Reg. No. 1118. విడిపత్రిక 2 అణాలు.

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Thursday, 4-11-1943 No. 180

# సంగ్రామానంతర సహకారానికి అమెరికా షరతు

## ఇండియా మొదలగు ఆసియా దేశాలకు స్వాతంత్ర్యము

వాషింగ్టను, నవంబరు 3:—

సంగ్రామానంతరం ప్రపంచ శాంతిరక్షణ వ్యవహారాలలో ఇతర దేశాలతో అమెరికాకూడ కలసి పనిచేయవలెనను తీర్మానంపై సెనెటు సభలో దీర్ఘమగు చర్చ జరిగింది. ఇండియా, కొరియాలవంటి ఆసియా దేశాలకు స్వాతంత్ర్య ప్రతిపత్తినొసగు షరతుపైనమాత్రమే సహకారానికి ఒప్పుకోవా లని సెనెటుసభ్యులలో కొందరు సూచించారు.

యుద్ధానంతర ప్రపంచ శాంతి రక్షణ పరంగాను అమెరికా ఇతర దేశాలతో సహకారమొనర్చు విషయమై సెనేటు సభ్యులతో జరుగుచున్న చర్చలలో భారతదేశ విషయం గూడా ప్రస్తావింపబడు చున్నది. సంగ్రామానంతర సహకారాన్ని గురించిన అసలు తీర్మానం టాంకోనల్లీ ప్రతిపాదించిరి.

మాస్కో ప్రకటనలు ప్రచురణకాగానే, ఆ తీర్మానంలో ఆ ప్రకటనలకు అనుగుణమైన సవరణ లుండవలెనని కొందరు సభ్యులు పట్టుపట్టినారు. ఈ సవరణలు ఆక్కరలేకనే తన తీర్మానం సర్వసమగ్రంగా వున్నదని టాంకోనల్లీ వాదం.

ఈ సవరణలలో కొన్ని భారతదేశం, పాలస్తీనా, కొరియా దేశాల సంగతి ప్రస్తావనకు లేగలవు. వాటిలో ఎడ్విన్ సి. జాన్సన్ ఇలా సవరణ తెచ్చినాడు.

"యుద్ధానంతర ప్రపంచ వ్యవస్థలో భారతదేశం, పాలస్తీనా, కొరియా దేశాల సమస్యలను పరిష్కరించవలసి వుంటుంది. ఈ సమస్యల పరిష్కారాన్ని - సంగ్రామానంతరశాంతిరక్షణ వ్యవహారాలలో అమెరికా పాల్గొనడానికి, ఒక షరతుగా విధించాలి."

ఇండియా, పాలస్తీనాల విషయమై తన వైఖరిని బ్రిటన్ స్పష్టీకరించనందుకు సెనెట్ సభ్యులు కొందరు అగ్రహపరవశులై వున్నారు. బ్రిటిషుప్రభుత్వంచేత ఇందువిషయమై ప్రకటింపచేయలేక పోయినందుకని, అమెరికా విదేశాంగమంత్రి కార్డెల్‌హల్‌పై కోపోద్రిక్తులై వున్నారు. త్వరలో ఈవిషయమై వీరు పెద్దరచ్చచేయబోతున్నారు.

### విల్కీతోడు

ఈ వుద్యమంలో వీరికి వెండెల్ విల్కీతో డ్వాటు లభ్యం కాగలదు. వలసరాజ్య ప్రజలవిముక్తిని ఎన్నికలలో ప్రచారానికి ఒక సమస్యగా విల్కీ సిద్ధపఱచుకున్నాడు గనక ఆయనసహాయం వీరికి తప్పక చేకూరుతుంది. వీరికి ఆయనకు ఇతరత్ర అభిప్రాయ భేదా లున్నప్పటికీ ఈ విషయంలో ఉభయులు కలిసి పనిచేయగలరని తోస్తుంది.

### మాస్కోప్రకటన కొనల్లీ తీర్మానం

కొనల్లీతీర్మానానికి మాస్కోప్రకటనలోని ఒకభాగాన్ని చేర్చడానికి సెనెట్ విదేశాంగ వ్యవహారసంఘం అంగీకరించింది. సంఘపు అత్యవసరసమావేశంలో 14 గురు సెనెటుసభ్యులలోరికపై ఆభాగం చేర్పడం జరిగింది.

మాస్కో ఒడంబడికలో నుండి ఏడు అంశములను పొందుపరుస్తూ ఒక తీర్మానాన్ని సెనెట్‌లో టాంస్టువర్టు ప్రవేశపెట్టినాడు. కొనల్లీ తీర్మానంపై వచ్చినచర్చలో సభ్యులు చేసిన అనేక సూచనలు తన తీర్మానంలో ఇమిడివున్నవని టాంస్టువర్టువాదం.

మాస్కో ఒడంబడికను నుక్కీకి నుక్కీ తీర్మానరూపేణా ఆమోదించేస్తామని సెనెటర్ టాఫ్ట్ ప్రతిపాదించాడు.

కొనల్లీ అభిప్రాయంలో తన మొదటి తీర్మానమే సర్వసమగ్రంగా వున్నదనే భావాన్ని ఖండిస్తూ సెనెటర్ లిస్టర్ ఇలా అన్నాడు.

"ఆ విధంగా అయ్యేటట్లయితే, మాస్కో సమావేశాన్ని మనం త్రోసిరాజన్నామన్న మాట." లిస్టర్ అభిప్రాయం ఎంత మాత్రం సరియైనదికాదని కొనల్లీ అంటాడు సెనెట్ అభిప్రాయాన్ని లోకం అపార్థం చేసుకునేటట్లు మాట్లాడకూడదని అంటాడు.

### నిర్లిప్తవాదుల వైఖరి

అంతే గాక అమెరికా నిర్లిప్తవాదుల ప్రాబల్యం ఇంకా కొంత వుండనేవున్నది. వాళ్ళ మూలాకు చెందిన సెనేటర్ రేనాల్డ్స్ ఇలా ఒక సవరణ ప్రతిపాదించాడు: "పోలెండు, యుగోస్లావియా, గ్రీస్ దేశాల స్వాతంత్ర్యాన్ని దేశీయ అఖండత్వాన్ని రక్షిస్తామని ఇందుమూలంగా అభయహస్త మివ్వడమైనది."

ఈ ముఠావాడే మరొక సెనెట్ సభ్యుడు ఇలా అన్నాడు: 'ఏ మున్నదయ్యా మాస్కో ప్రకటనలో విశేషం?'

### విల్కీ ధోరణి

వలసరాజ్యప్రజల సమస్యలవిషయాలలో ఈ ముఠావారికి విల్కీ తోడ్పడుడని తెలుసుకున్నాము. కాని ఎస్టోనియా, లట్వియా, లిథువేనియా (సోవియట్ రష్యా

(2 పేజి చూడుడు)

## రూజ్‌వెల్టు పార్టీకి ఓటమి

### అమెరికా రాష్ట్రాలలో ఎన్నికల ఫలితం

### అధ్యక్షపదవికి రిపబ్లికన్ పార్టీ విజయసూచనలు

వాషింగటను, నవంబరు 3:—

నిన్నటి ఎన్నికల ఫలితాన్ని బట్టి చూడగా, వివిధ రాష్ట్రీయ శాసనసభ్యుల ఎన్నికలకు నిలచిన రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులుగా ఇంచుమించు అందరు నెగ్గినారు. ఇది పార్టీ నాయకులను ఆనందపరవశుల చేసింది.

"న్యూడీల్ దీపం ఆరిపోయింద"ని ఒక పార్టీ నాయకుడు హారిసన్ స్పాంగ్లర్ వ్యాఖ్యానించాడు.

దేశం రూజ్‌వెల్టుపరిపాలనతో విసుగెత్తిపోయిం దని వెండెల్ విల్కీ వక్కాణించాడు.

నాలుగు పెద్దహోటేలలో బహు సులభంగా రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులుదాటుకవచ్చేశారు.

ప్రస్తుతం కెంటకీ రాష్ట్రగవర్నర్ పదవికి గట్టిపోటీ జరుగుతున్నది. డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్సన్ ఒకవంక, మరొకవంక రిపబ్లికన్ యస్. యస్. విల్లిస్ ఆపదవికి పోటీచేస్తున్నారు. డొనాల్డ్సన్‌తో సమానంగా విల్లిస్ వచ్చేస్తున్నాడు. ఇది డెమొక్రాటిక్ పార్టీవారికి ఆందోళన కలుగచేస్తున్నది.

న్యూయార్క్ ఎన్నికల ఫలితాలను దేశమంతా ఆతురతతో ఎదురుచూచింది. అందులో రిపబ్లికనులకే విజయం చేకూరింది. ఆవిజయం సామాన్యమైనది కాదు. అత్యద్భుతవిజయం అంటే నమ్మండి. అంతలా గెలుపువస్తుందని ఎవరూ అనుకోలేదు.

న్యూజెర్సీలో మునుపు చేయి జారిపోయిన గవర్నరుపదవి తిరిగి రిపబ్లికనులకు వశమైంది. ఫిలెడెల్ఫియాలో మేయరుపదవికి రూజ్‌వెల్టు సూచించిన విలియంబుల్లిట్‌కు ఓటమి సంప్రాప్తించింది.

### దొంగలనాయకుడు ఒకఅభ్యర్థికి సహకారి!

ఈ పర్యాయం ఎన్నికలలో అన్నిటికన్న విచిత్రమైన సంగతి ఒకటున్నది. ఒక పెద్ద మనిషిని ఏవిధంచేతనో ఒక లోపులో అభ్యర్థిగా డెమొక్రాటిక్, రిపబ్లికన్ ఉభయపక్షాల వారు నిలబెట్టినారు. ఒక చోరాగ్రేసరుని సహాయంచేత ఆతడికి నామినేషన్ సంప్రాప్తమైందని విని, ఉభయపక్షాలవారు ఆతడు తమవాడు కాదని ప్రకటించారు. ఆతడు అభ్యర్థిగా నిల్చినస్థానం న్యూయార్కుజిల్లా పక్షాన సుప్రీంకోర్టులో ప్రతినిధిస్థానం.

### ఈ పర్యాయం వైస్‌డెంటెవరు?

వచ్చేనవంబర్‌లో ఈ వోటర్లే రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని అధ్యక్షులుగా ఎన్నుకుంటారని స్పాంగ్లర్‌వాదం. అప్పుడు అమెరికా రాస్తాపైనే, అమెరికా నడిచిపోతుందట యుద్ధం త్వరగా ముగింపుచేసుకొని వచ్చివేయటం జరుగుతుందట.

న్యూయార్కుగవర్నరుథామస్ డ్యూయీ ఈ పర్యాలయం అమెరికా అధ్యక్షుడు కాగల అవకాశా లున్నవని 'న్యూయార్కు టైమ్సు' అంటున్నది కాని తనకు ప్రెసిడెంటుపదవికి నిల్చే ఉద్దేశం లేదని డ్యూయీ ప్రకటిస్తున్నాడు.

ఇప్పుడు 25 రాష్ట్ర గవర్నర్లు రిపబ్లికనులు, 28 గురు డెమొక్రాట్లు, అధికజనభాగల రాష్ట్రాలన్నీ రిపబ్లికనులవశమై వున్నవి. 1928 తర్వాత గవర్నర్ పదవులలో అత్యధికసంఖ్య రిపబ్లికనులకు రావడం ఇదే ప్రథమం.

రూజ్‌వెల్టు పార్టీ చంద్రుడు ఇక క్షీణచంద్రుడేనని 'గ్లాస్గో ట్రిబ్యూన్' అంటున్నది

వచ్చేసంవత్సరం అధ్యక్షస్థానానికి ఎన్నికలు చరిత్రాత్మకంగా వుండబోతవని న్యూయార్కురాష్ట్ర డెమొక్రాటిక్ కమిటీ అధ్యక్షుడు జామ్ యస్. ఫార్లీ అంటున్నాడు. ఈయన మాజీ అమెరికా పోస్టుమాస్టర్ జనరలట.

ఈ సందర్భంలోనే ఈయన యుద్ధం విషయమై మరొకమాటకూడా ఇలా అన్నాడు. "మనం అనుకునేదానికంటే ముందుగానే విజయం చేకూరవచ్చును. మళ్ళీ ఒక ప్రపంచసంగ్రామం రాకుండా వుండాలంటే బ్రిటన్, అమెరికా, రష్యా, చైనాల కలయిక అవశ్యం, అవసరం."

# ఇండియాకు 'అధినివేశ' ప్రతిపత్తి

## ప్రభువుల సభలో చట్టం

లండను, నవంబరు 4:—

"వెస్టుమినిస్టర్" శాసనంలో ఇతర అధినివేశములతోబాటు భారతదేశపు పేరుగూడ చేర్చవలెననిసూచిస్తూ, స్ట్రాబోల్లీప్రభువు ప్రభువులసభలో ఒకచట్టాన్ని ప్రతిపాదించెద నని ప్రకటించారు.

ఈ దఫా జరుగు ప్రభువుల సభాసమావేశంలో స్ట్రాబోల్లీ ప్రభువు 1931 వెస్టుమినిస్టర్ చట్టము భారతదేశానికి కూడా వర్తింపచేయాలని కోరుతూ ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నారు. కార్మికపక్షం తరఫునగాక కేవలం వ్యక్తిగతంగానే వారీబిల్లును ప్రతిపాదిస్తూ వున్నారు.

వెస్టుమినిస్టర్ చట్టము డొమినియన్ దేశాలన్నింటినీ పేర్కొని న్యూఫౌండ్‌లాండ్‌తో ఆగింది. స్ట్రాబోల్లీప్రభువు ఈ పట్టికకు ఇండియాను కూడా చేర్చవలసిందనే తమ బిల్లులో కోరినారు. ఇది బిల్లులోని మొదటిక్లాజు.

ఈచట్టముగానీ, లేక యిందువల్ల మార్పు చెందిన 1931 వెస్టు మినిస్టరు చట్టముగానీ 1935 సంవత్సరపు ఇండియా చట్టమును మార్చడం, లేదా రద్దుచేయడం మొదలగు సమస్యకు వర్తింపదు. మార్చబడిన 1931 వెస్టు మినిస్టర్ చట్టము ఆవిధంగా నిర్వచించబడుతుంది, అని రెండవక్లాజులో ఉన్నది.

ఈబిల్లు మొదటి రీడింగ్ జరిగితే తరవాత అచ్చువేసి సభ్యులకందరికీ పంచుతారు. భారతదేశ భవిష్యత్ రాజ్యాంగవిధాననిర్ణయాన్ని ప్రజాప్రతినిధి పరిషత్తుకుగానీ లేక మరో సంస్థకుగాని ఈబిల్లు వదిలేస్తుంది. ఈబిల్లు పురోగమనం ప్రభుత్వ వైఖరిమీద ఆధారపడివున్నది.

రాబోవు సమావేశంలో తిరిగి ప్రతిపాదించిన మీదట స్ట్రాబోల్లీ ప్రభువు రెండవమారు ప్రతిపాదిస్తారు బిల్లును. అందరి అంగీకారమునూ పొందిన మీదటనే వారీ బిల్లు విషయమై పట్టుపడతారు. తొందరపడి ఏమీ చేయరు.

80 వ జూన్ తారీఖున బ్రిటిషు ప్రధాన చర్చిల్ గావించిన ఉపన్యాసమును అనుసరించి భారతదేశంలో ఏర్పడిన ప్రతిష్టంభనను పరిష్కరించడానికే తామీ బిల్లును ప్రతిపాదించుతూ ఉన్నామని అనుబంధంలో స్ట్రాబోల్లీ ప్రభువుగారు చెప్తున్నారు.

చర్చిల్ ప్రధానిగిల్డుహాల్ ఉపన్యాసంలో ఇండియా యుద్ధ నిర్వహణను స్తుతించి "బ్రిటిషు కామన్ వెల్తులో భారతదేశం సంతృప్తి కొందగలదని మనం విశ్వసించుచున్నాము" అన్నారు.

## ఆస్ట్రియాలోతిరుగుబాటు జరుగుననేభయం

### వియున్నాకు యస్. యస్. పోలీసులను జర్మనులు పంపుతున్నారు

స్టాక్‌హోమ్, నవంబరు 3:—

మాస్కో నిర్ణయాల పర్యవసానముగా ఆస్ట్రియాలో ప్రజలు బహిరంగముగా తిరుగుబాటు చేస్తారేమో అనేభయంతో జర్మనులు వియన్నాకును, యితర పెద్దపట్టణాలకును యస్. యస్. పోలీసులను తొందరగా పంపుకున్నారని స్టాక్‌హోమునకు అందిన వార్తలు తెలుపుచున్నవి. ఆస్ట్రియను పోలీసులకు బదులుగా జర్మనుపోలీసులను ఆక్రమిత దేశాలకు జర్మనులు పంపివేస్తున్నారు. ఆస్ట్రియాస్వాతంత్ర్యం ప్రకటించమను వార్త జర్మనులకు భయము కలిగించెను. వెంటనే జర్మనుపోలీసులను పంపి కట్టుబట్టములు చేయుటకు జర్మను అధికారులు పూనిరి. బ్రిగేడియరు సెక్కార్ గారు ఆస్ట్రియా యంతటికి సర్వసైనికాధికారిగా నుండును. వియన్నాలోను ఆస్ట్రియాయొక్క యితర పెద్దపట్టణాలలోను మాస్కోసంభాషణల నిర్ణయాలు వివరగనే దేశభక్తులయుగ్యూనిస్టులయు అల్లరులు జరిగినట్లు సుమారు 400 మంది అరెస్టుచేయబడినట్లు వార్తలు తెలుస్తున్నవి.

## "రాత్రిపగలగుట"

### ఇంగ్లీషు ఛానెలు ఫిరంగి యుద్ధం

ఇంగ్లాండు దక్షిణతీరం, నవంబరు 4:—

నిన్నరాత్రి ఇంగ్లీషు ఛానెలకి యిరువైపులనున్న పెద్దబారు ఫిరంగులు తీవ్రంగా యుద్ధం సాగించేపరికి ఆ వెలుతురికి రాత్రంతా పగలువలె అగుపడెను. శత్రువుల నౌకలపుంపు పోతూవుంటే బ్రిటిషు ఫిరంగులు ప్రేల్చబడెవని చూచినవా రనుకొనిరి. రాత్రి 10-30 గంటలు హెచ్చరిక చేయబడెను. 12 దాటినాక నిర్భయసూచన గావింపబడెను. డోవరు ప్రాంతాల కొన్ని జర్మనుగుండ్లు ప్రేలినవి.

తూర్పు ఆంగ్లియా పురమునందు నిరివిగ నిన్నరాత్రి జర్మనువిమానాలు బాంబులు వేసినవి. కొందరు చనిపోయిరి.

## "కలెక్టరు ఉత్తరువుచూచి నిర్ఘాంతపోయాము"

### జాతీయ యువజనసభల నిషేధము

### జిల్లాసంఘ నిర్వాహకుల ప్రకటన

కనుమూరు, నవంబరు 2:—

కృష్ణాజిల్లా జాతీయ యువజన సంఘ కార్యదర్శి రాకుమార వర్మగారు, జాతీయ విద్యార్థిసంఘ అర్గనైజరు బి. హేమచంద్ర భాస్కరరావుగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

అక్టోబరు 30, 31, లేదీలలో జరుగవలసిన కృష్ణాజిల్లా జాతీయ విద్యార్థి మహాసభను, నవంబరు 13, 14 లేదీలలో పెదమునేలిలో జరుగవలసిన కృష్ణాజిల్లా జాతీయ యువజన మహాసభను, కృష్ణాజిల్లా మేజిస్ట్రేటుగారు, దేశరక్షణ నిబంధనలు 56 (1) క్రింద నిషేధించిన వార్త చూచి మేము నిర్ఘాంతపోయినాము.

ఈ రెండు సంఘములు స్థాపించబడి ఒక వత్సరము పూర్తి అయి రెండవ సంవత్సరము ప్రారంభమయినది. ఈ సంవత్సరమునుండి చక్కని జాతీయ కార్యక్రమముతో నీ సంఘములు పనిచేయుచున్నవి. జర్మను నాజీజం, ఇటలీ ఫాసిజం, జపాను మిలిటరీజంను ఎదుర్కొనుటే ప్రధానాశయముగా పెట్టుకొని జిల్లాలో అనేక వేలమంది, విద్యార్థులను, యువకులను సంఘటితపరచి విశాలమైన దృక్పథముతో పని చేయుచున్నవి.

ప్రస్తుతం దేశంలో వ్యాపించియున్న ఏ రాజకీయవర్గముతోను సంబంధం లేకుండా స్వతంత్రసంఘములుగా పనిచేస్తూ చట్టవ్యతిరేకమైన ప్రదర్శనాలు జరుపక, ప్రజలశాంతి భద్రతలను దృష్టియందుంచుకొని పనిచేస్తున్నై. ఆంధ్రరాష్ట్ర స్థాపన, భారతజాతీయవిజ్ఞాన ప్రబోధం, బాపూజీ నిర్మాణ కార్యక్రమం, ఆహారసమస్యా పరిష్కారం, యువజన, విద్యార్థుల, శారీరక, మానసిక, వైజ్ఞానికాభివృద్ధుల కనువగు కార్యక్రమము మెందలగు అంశములే ఈసంఘముల దృష్టిని, ప్రధానముగా ఆక్రమించినవి.

ఈకార్యక్రమాన్ని ఆచరణలోపెట్టుటకై హైస్కూళ్లు, కాలేజీలలోని విద్యార్థులను, పల్లెలలోని యువకులను సమీకరించ సమకట్టిన వీసంఘములు. ఈ సంఘాన్ని గూర్చి వ్యతిరేకంగా జోషీ ముఠావత్రికలు ప్రచారం చేస్తున్నవి. ఆదుష్ప్రచార ఫలితంగానే కాబోలు ప్రభుత్వంవారు యీ సమావేశాలమీద నిషేధాజ్ఞలు జారీచేసి వుంటారు. లేనిచో ప్రభుత్వంవారు తమ క్రింది ఉద్యోగస్థుల వ్రాతలమీదనైనా ఆధారపడి వుండాలి. ఏది యెటులైనా కృష్ణాజిల్లా కలెక్టరుగారి నిషేధాజ్ఞలను వుపసంహరించుకో వలసినదిగ మేము కోరుచున్నాము.

# మెస్సికో పర్వతాలపై భీకరపోరాటాలు

## ఇటలీలో మిత్రసేనల పురోగమనం

ఆల్జియర్సు, నవంబరు 3:—

ఇటలీలో ఆంగ్లో - అమెరికను సేనలు, యుద్ధవ్యూహానికి కీలకములగు మరికొన్ని పర్వతశ్రేణులనుండి జర్మనుల తరిమివేసి ఆక్రమించుకున్నవి. ఇక మిత్రసేనలు, గేటాసింధుశాఖ తీరముపైకి విజృంభించునని జర్మనులు భయపడుచున్నారు.

మాసికోపర్వతములలోని ఉన్నత ప్రదేశములను అమెరికను పంచమసైన్యం ఆక్రమించెను (1) కాలోలీనా (2) సాన్‌క్రోసు పర్వతపంక్తి ఆక్రమింపబడెను.

కాలోలీనా అనేది మాసికోపర్వతానికి యీశాన్యముగా ఉన్నది. టియానోపు 6 మైళ్లు నైరృతిగా ఉన్నది. ఇటలీ పశ్చిమ కోస్తాకు 8 మైళ్ల దూరములో ఉన్నది సాన్‌క్రోసు పర్వతపంక్తి అనేది టియానోపు ఉత్తరంగా 5 మైళ్లదూరంలోఉన్నది.

సాన్‌క్రోసు పర్వతపంక్తినికూడా అమెరికనుసేన ఆక్రమించుటవల్ల గారిగ్లియానో గోయకూడా అమెరికను సేనకు కనుచూపుమేరలో ఉన్నది. గారిగ్లియానో నదీప్రాంతంలోనే జర్మనుసేన మకాముచేసియున్నది. అప్పియను పర్వతములనుండా వెళ్ళాలో నగరమునకు రోమునగరమునకు పోయే రస్తాకూడా అమెరికను సేనకు అందుబాటులోనికి వచ్చినవి.

### గారిగ్లియానో నదీప్రాంతంలో యుద్ధంఇంకా జరగాలి

మాసికోపర్వతప్రాంతం అమెరికను వశమైనది గనుక అచటనుండి గారిగ్లియానో నదీతీర ప్రాంతమైన సమతలభూములలో ఇకయుద్ధం జరుగవలసియున్నది. వాల్టర్నో నదీతీరప్రాంత మెటువంటిదో గారిగ్లియానో నదీతీరప్రాంతంకూడా అటువంటిదే. ఆనదీప్రాంతం దాటినతర్వాత తిరిగి మాసికోపర్వతములవంటివే మరికొన్ని పర్వతములు అడ్డము వచ్చును.

### బ్రిటిష్ అష్టమసైన్య విజృంభణ

ఇటలీ మధ్యరంగంలో ఇసెర్నియాకు పోయెడి రెండు రస్తాలను వశపరచుకొనుటకు వీలుగా అమెరికను పంచమసైన్యం కొంతవరకున్నూ బ్రిటిషు అష్టమసైన్యం కొంతవరకున్నూ ముందంజ వేయుచున్నది. వెనిఫ్రోపన్నూ ఇసెర్నియాకున్నూ పోయెడి పెద్ద రస్తాకు అడ్డంగా పోయెడి రోడ్డుమీద మిత్రసేనలు ముందుకు పోగలవు. ప్రాటెల్లా అను గ్రామమును మిత్రసేనలు ఆక్రమించుటవల్ల ఇది సాధ్యమగుచున్నది.

ట్రిగ్నో నదిని సాన్ సాల్వోకద్ద బ్రిటిష్ అష్టమసైన్యం దాటెను. ఇంకను దక్షిణంగా మరొకచోట ఆ నదిని బ్రిటిషు సేనలు దాటెను.

మంగళవారం తెల్లవారుజామున 10 నిమిషములలో బ్రిటిషు అష్టమసైన్యం ట్రిగ్నో నది ఎగువభాగంలో ఒకచోట దాటగల్గెను. నదిని దాటినతర్వాత ఉత్తరపు ఒడ్డున జర్మనులతో చాలా తీవ్రపోరాటం జరిగెను. మధ్యాహ్నం 11 గంటలసుమారికి జర్మను సైనికులు పూర్తిగా తరిమివేయబడిరి. అనేక మిత్రవిమానాలు యీ పురోగమనమునకు తోడ్పడెను.

# ఖెర్సన్‌వద్దసోవియట్‌సేనలు

## క్రీవాయిరోగులో రష్యన్ సేనలుప్రవేశించెను

### జర్మనుసేనల పలాయనం

మాస్కో, నవంబరు 3:—

నేడుదయము రష్యనుప్రభుత్వమిట్లు ప్రకటించెను:—

నీపరునది వంపుతిరిగేచోట క్రీవాయిరోగుకు ఉత్తరంగా జర్మను లింకను పోరాడుచునేయున్నారు. వారికి జననష్టమగుచునే యున్నది. అచటియుద్ధం ఇంకను అటుయిటు ఊగులాడుచునే యున్నది.

నీప్రో జెర్జిన్‌స్కునుంచి ఒక క్రొత్త రష్యనుసేన దండెత్తి వచ్చుచున్నది. క్రీవాయిరోగంగములోని జర్మనుసేనను ఎడమవైపునుంచి పరిపేష్టించుటకు యీ రష్యనుసేన ప్రయత్నించుచున్నది. మిరోనాడోవ్కా వద్దనుంచి వచ్చుచున్న యీరష్యనుసేన క్రీవయిరోగసు యీశాన్యంగా 30 మైళ్లలో ఉన్నది. క్రీవాయిరోగువద్ద యుద్ధము అత్యుగ్రంగా ఉన్నది.

### రష్యనుసేన ఖెర్సను నగరం సమీపించుచున్నది

లండను, నవంబరు 3:—

జర్మనుప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

క్రిమియా ద్వీపకల్పములోనికి ప్రవేశించుటకు ఉత్తరవైపునగల మార్గములవద్ద అనగా ఖెర్సనుపట్టమునకు తూర్పుగా తీవ్రపోరాటం జరుగుచున్నది. నీపరునదీ వలయములో కూడా తీవ్రపోరాటం జరుగుచున్నది.

మాస్కో, నవంబరు 3:—

రష్యాలోని రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు. అలాస్కా స్కీకి అడ్డముగా అతివేగంగా నుండుకు పోవుచున్న రష్యనుసేన నీపరునదీ ముఖద్వారముందున్న ఖెర్సనుకు 20 మైళ్ల దూరములో నికిలాయేవుపట్టణము కలదు. నీపరునదీ వలయమునుండి జర్మనుసేనలు పారిపోవుటకు పీలైన రస్తాలన్నియు ఇక్కడికి వచ్చి కలియును.

నీపరునదికిన్ని కాల్కినిటుసముద్రమునకును మధ్య యుద్ధము తీవ్రంగా జరుగుచున్నది. రష్యనులు ఇచట 80 గ్రామాలను ఆక్రమించిరి. (1) బోల్షాయికోపానీ (2) చాల్బాసీ అను రెండుపట్టణములను కూడా వశపరచుకొనిరి. బోల్షాయికోపానీ అనుపట్టణము ఖెర్సనుకు 20 మైళ్లదూరములో నున్నది.

చాల్బాసీ అను పట్టణము బోల్షాయికోపానీకి 10 మైళ్లు దక్షిణంగా ఉన్నది. పెరికోపునుంచి నీపరునదీముఖద్వారానికి దిగువగానున్న యాగోరిస్కీ సముద్రము వరకు పోయే రస్తామీద చాల్బాసీ కలదు.

నీపరునది ముఖద్వారమున కున్నూ పెరికోపుకున్నూ మధ్యనున్న ప్రాంతంలోనే జర్మనుసేనలు పారిపోవుచున్నవి. రష్యనుసేన వారిని వెంటాడి తరుముచు క్రోవలో ఫాజోస్కు పట్టణమును ఆక్రమించెను.

ఒడెస్సాలేవులో రష్యనుయుద్ధ నౌకాదళం కలదు. క్రిమియాలోని జర్మనుసేన అటువైపుకు పారిపోతే రష్యను యుద్ధనావలు అచట జర్మనుసేనను పూర్తిగా నాశనం చేయగలవు.

### ఆకాశగోడుగులతో క్రీమియాలో దిగుచున్న రష్యను స్త్రీలు

లండను, నవంబరు 3:—

జర్మను ఓవరుసీస్ వార్తాసంఘం నేడిట్లు ప్రకటించెను:—

జర్మను యుద్ధవార్తావిలేఖరిద్వారా యీ క్రిందివార్త తెలియవచ్చెను:—

రష్యనుస్త్రీలు ఆకాశగోడుగులతో ప్రతిరాత్రియును విమానమెదనుండి క్రిమియాలోనికి జర్మనుసేనలకు వెనుకవైపున దిగుచున్నారు. ఈ రష్యనుస్త్రీలు చాలాధైర్యసాహసములు కలవారు. ఇచటకు దిగి గొరిల్లా వండులను యీస్త్రీలు తయారు చేయుచున్నారు. వీరు రేడియోయంత్రములద్వారా వార్తలను పంపుటలో చాలా శిక్షణల పొందియున్నారు. మాస్కోనగరమునకు వీరు రేడియోద్వారా వార్తలను పంపుచున్నారు.

ముద్దులొలుకు ముఖారవిందము

మీరు యెన్నడును బడయజాలని గొప్ప ఆస్తి ముద్దులొలుకు ముఖారవిందము.

వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే సిసలైన సబ్బు. వేపనూనె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసనల్

కలకత్తా కెమికల్

## విశాఖపట్నమునకు న్యూస్ వెండరు కావాలి

విశాఖపట్నము నగరములో మా పత్రికలను వారిస్వంతబాధ్యతపై అమ్ముటకు న్యూస్ వెండరు కావాలి. స్థానికముగా మంచి పలుకుబడి, పత్రికా వ్యాపారములో అనుభవము కల్గి రూ 500/- లు ధరావతు చెల్లించగలవారు దరఖాస్తులు పంపగోరెదము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

### నోటీసు

రిజర్వుబ్యాంక్ ఆఫ్ యిండియా, యిస్యూ డిపార్టుమెంటు

(కరెన్సీ ఆఫీసు) మద్రాసు.

ప్రజలకు యిందు మూలమున తెలియపరచునదేమనగా ఇపుడు, మద్రాసు నంగంబాకం హైరోడ్డులో "కర్రల్"యందు పనిచేయుచున్న పైడిపార్టుమెంటు భాగము 1948 నవంబరు 8-వ తేదీ సోమవారం మధ్యాహ్నమునుండి, మద్రాసు మైలాపూరు, నెం. 64 లజ్ వర్సి రోడులో 'జగ్గంపేట ప్యాలెస్'కు మార్చబడి అచటనే పనిచేయుచుండును.

(సం) మహమ్మద్ గౌస్ మొహిద్దిన్,
కరెన్సీ ఆఫీసరు.

### ఫ్యాక్టరీ అమ్మకము

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తా॥ పెదకూరపాడు గ్రామంలో శ్రీ కంటి కామాక్షి గ్రౌండునట్ ఫ్యాక్టరీ అనే పేరుగల రెండు యకరములుగల విస్తీర్ణములో అ॥ 97 లు పొడుగు అ॥ 48 లు వెడల్పుగల యినుపగడ్డర్సు ఆస్ బెస్టులతో కట్టబడిన బిల్డింగుయున్నూ, యిందులో మార్బల్ పార్టబుల్ 10 × 12 హార్సుపవరుగల ఇంజను బాయిలర్ యున్నూ, యిందుకు సంబంధించిన డికార్టికేటర్లు 2, పప్పుజల్లెడ, పంకా వగయిరాలు గల ఫ్యాక్టరీని 15-11-48 తేదీలోగా అమ్మదలచినాము. దీనికు కావలసినవారు యీ దిగువ అడ్రసు కొట్టువారి వద్దకువచ్చి వివరములు తెలుసుకోవలెను.

మద్ది అప్పారావు, మద్ది పానకాలు,
మర్చంట్సు,
ఏలూరుబజారు, గుంటూరు. 26-10-48

### కావలెను

నాణ్యమైన సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణము, బస్తీలోను ఏజంట్లు కావలెను. ఏజన్సీమరతులకు వ్రాసుకొనుడు.
The Federal (India) Cig. Mfg. Co., (A.P.M) Lahore. F-2(2-85)

## గొంతునొప్పి

కంఠము పిసుకుచున్నట్లు మిక్కిలి బాధగా నుండును. ఊపేక్షించిన యెడల మోసము కలుగును. దగ్గు, బలమును నాశనము చేయుచున్నది. భయంకరమగు శ్వాసకోశ రోగమును పుట్టించుచున్నది ఈ దగ్గును, కొంచెము లిటిల్స్ ఓరియంటల్ బామాతో గొంతుకను రుద్ది, ఫ్లానల్ గుడ్డ చుట్టుటవలన పోగొట్టుకొనవచ్చును. పీపు, ఎగుర్రొమ్ములమీద మర్దన చేసిన యెడల మంట, నొప్పి పోగొట్టి, ఉచ్ఛ్వాస నిశ్వాసములను సులభము చేయును. కావున ఎల్లప్పుడును ఈ అద్భుతమైన ఔషధమును నీ యింటియందుంచుకొనుము. No. 2

లిటిల్స్
ఓరియంటల్ బాం

## ఘనసారపంచదిని

ఎరుపు, పసిమి, తెలుపుగల శిగలు, మూత్రపిండము, స్త్రీల కుసుమవ్యాధులకు నజాయధం. అనుపానమునకు చందిని అత్తరు సహా పెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-0.

పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా


## గంటలపంచాంగం

స్వభాను సం॥ కార్తిక శు॥ అష్టమి 1943 నం॥ నవంబరు 5 శుక్రవారం

శు॥ అష్ట రా 8-33 శ్రవ సా 5-56 వర్జ్యం రా 9-40 ల 11-9 కు.

శు॥ నవమి నవంబరు 6 శనివారం

శ॥ న పా 6-9 ధని సా 4-16 వర్జ్యం రా 10-59 ల 12-29 కు.

# ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ కార్తిక శు॥ సప్తమి
గురువారము


## ఏ యెండ కా గొడుగు

ఆంగ్ల రాజకీయవేత్తలలో ఎమెరీ ఒక విచిత్ర వ్యక్తి. విపరీత భావాలూ, వితండ వాదనలకూ ఈతని మెదడు సారవంతమైన క్షేత్రం. ఈ మధ్య లండనులో 'ఈస్టు ఇండియా అసోసియేషను' సభలో ప్రసంగిస్తూ ఎమెరీపండితుడు భారత రాజకీయ ప్రతిష్టంభనకు అపూర్వమైన వొక కారణాన్ని సూచించాడు. భారతసమస్యా పరిష్కారానికి బ్రిటిష్ పార్లమెంటరీ విధానం తప్ప మార్గాంతరం లేదని ఇండియాలోని వివిధపక్షనాయకులు తలపోయడంవల్లనే ప్రస్తుతక్లిష్టస్థితి యావత్తూ యేర్పడ్డదని ఎమెరీగారి వాదం. సూత్రప్రాయమైన తమ భావాలను కాపాడుకొనుచూ భారతమంత్రి మహాశయుడు విల్లా శలవిచ్చారు 'మన దేశంలో మనం అమలు జరుపుకొనుచున్న పరిపాలనా విధానం భారత పరిస్థితులకు ఎంతమాత్రం సరిపడదని నే నిదివర కనేకసార్లు పార్లమెంటులోనూ, బయట నను కూడా ప్రకటించాను—మన పరిపాలనావిధానం ఎలాంటిదంటే శాసనసభలోని అధికసంఖ్యాక పక్షం యొక్క సహాయం మీద కార్యనిర్వాహకశాఖ యావత్తూ ఆధారపడి వుంటుంది. ఆ అధిక సంఖ్యాకపక్షం వెలుపల వుండే ఒక చిన్న పార్టీ యొక్క అదుపాజ్ఞలకు పూర్తిగా లోబడి వుంటుంది." భారతసమస్యా పరిష్కారాన్ని గురించీ, పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని గురించీ ఎమెరీగారు చేసిన అవిరళ పరిశోధనల కిది కాబోలు ఫలితం!

ఇంగ్లండులో అమలుసం దున్న పార్లమెంటరీ విధానమే సర్వోత్తమమని బ్రిటిషు రాజ్యాంగవేత్తలే పోద్దూ ప్రకటిస్తూనే వుంటారు. దాదాపు రెండుశతాబ్దాలు భారతదేశంలో ఏకచ్ఛత్రాధిపత్యం సాగించి, పార్లమెంటరీ సంప్రదాయాలను పాడుకొలిపినా మని బ్రిటిషు నాయకులు ఘనంగా చెప్పుకుంటూ వుంటారు. 'భారతదేశంలో తమ ప్రవర్తనకు తాము గర్వించవచ్చునే గాని, సిగ్గు చెందవలసిన పని లేద'ని ఎమెరీగారి మధ్యనే వాకొన్నారు. వెనక మాంటేగూ - ఛమ్స్‌ఫర్డు సంస్కరణలలోనూ, ఇటీవల 1935 భారతచట్టం కింద కాంగ్రెసు అధికారంలోనూ రాష్ట్రస్వపరిపాలన జయప్రదంగా కొనసాగినట్లు బ్రిటిషు గవర్నరులే అంగీకరించారు. ఇంత కథ నడిపి, ఈనాడు పార్లమెంటరీ విధానం ఇండియాకు సరిపడదని ప్రకటించడం ఏ యెండ కాగొడుగు పట్టి ఎమెరీగారివంటి రాజకీయవాదుల కక్షకూలించవచ్చు. కాని, అంతమాత్రంచేత లోకాన్ని కనుగప్పటం మాత్రం సులభం కాదు. సూయజుకాలువకు అటువైపంతా లక్ష్యపాయమైన పార్లమెంటరీ ప్రజాస్వామిక విధానం సూయజుకు ఇటువైపుమాత్రం అనుకూలించక పోవటానికి కారణాలేవో భారత మంత్రులు మరికొంత విశదీకరించి వుండవలసింది. భారతదేశానికి కేంద్రాధికారం కూడదని ముస్లిం లీగువారు లేవతీసిన ఆందోళనను పరోక్షంగా బ్రిటిషు రాజకీయవేత్తలనేకులు మొదట బలపరిచారు. ఇటీవల ప్రభువుల సభలో ఆహార సమస్యను గురించి చర్చించినప్పుడు మాత్రం వలువురు కేంద్రాధికారం అవసరమని నొక్కి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం యొక్క అవసరాన్ని గురించి బ్రిటిషు నాయకులు గండ్లు తెరవటానికి భారతదేశం ఘోరమైన క్షామాన్ని అనుభవించవలసి వచ్చింది! భారతదేశానికి ప్రజాసామ్య పరిపాలనావశ్యకతను గుర్తించటానికి ఇంకా ఎన్ని వత్సరాబ్దాలు గడవవలెనో, ఎన్నెన్ని సంఘటనలు జరుగవలెనో చెప్పలేము.

బ్రిటిషు పార్లమెంటరీ విధానాన్నిగురించి ఎమెరీగారు చేసిన సర్వచనం కూడా దురవగాహంగానేవుంది. కార్యనిర్వాహకశాఖ శాసనసభలోని మెజారిటీ పక్షంయొక్క బలంపైన ఆధారపడి వుండటం సహజమేగాని ఆ మెజారిటీపక్షం బయటనుండే చిన్న పార్టీయొక్క అధికారానికి లోబడి వుండవలెననడంలో ఇండియా మంత్రి అభిప్రాయ మేమో బోధపడదు. అంతేగాదు; భారత రాజకీయపక్షనాయకులు యావన్మందీ బ్రిటిషు పార్లమెంటరీ విధానాన్నే సమ్మతించినారనడంలో కూడా ఎమెరీగారు తమ అజ్ఞానాన్ని బయటపెట్టారు. బ్రిటిషు ప్రజాస్వామికం ఇండియాకు సరిపడదనుకున్నట్లింగువారు, ఎలుగెత్తి చాటుతూనే వున్నారు. ఎమెరీగారీ విపరీతాన్ని ఎందుకు మరుగుపరచవలసి వచ్చిందో తెలియదు.

బ్రిటిషు పార్లమెంటరీ విధానం కావచ్చు, వేరొకవిధానం కావచ్చు. భారతదేశానికి వుపకరించే ప్రభుత్వపద్ధతిని భారతీయులు ఏర్పరచుకోగలరు. బ్రిటిషు ప్రభుత్వం అధికారం ప్రజాయత్తం చెయ్యటానికి మాత్రం అంగీకరిస్తేచాలు. సమయానుకూల వాదులైన ఎమెరీవంటి వ్యక్తులు అధికారంలో వున్నంతవరకు సాధ్యం కాదేమో!

## యూరోపు పై విమానదాడి

### ఆస్ట్రియాలో విమానాల ఫాక్టరీకి నష్టం

### 30 శత్రువిమానాలు ధ్వంసం

లండన్, నవంబరు 3:—

అమెరికను విమానాలు నిన్నటిరోజున ఆస్ట్రియాలో వీవర్ న్యూస్టాడ్ అనుచోట విమానాలఫాక్టరీని బాంబుచేయ వెళ్లినపుడు జరిగిన ఒక పెద్ద విమానయుద్ధంలో 30 శత్రువిమానాలు ధ్వంసముగావింపబడెను. ఆరు అమెరికనువిమానాలు తప్పిపోయెను. అక్కడి విమాన ఫాక్టరీ చాలాపాడాయెనుగాని నాశమైనదని ఒక అధికార ప్రకటన వెలువుచున్నది. కనీసం 75 జర్మను విమానాలు మిత్రవిమానాలను ప్రతిఘటించి యుద్ధంచేసెను.

### జర్మనీపై దాడి

పశ్చిమోత్తర జర్మనీపై ఈవారాళ ఇంతకుముందు ఎన్నడు జరుగని కడుఉగ్రమగు దాడి జరిగెను. సుమారు 400 లేక 500 విమానాలు బాంబు పాల్గొనెను.

అమెరికను విమానాల లక్ష్యము విల్‌హెల్మ్స్‌హేవెన్ అయియుండెను.

జర్మనీ ముఖ్య నౌకాస్థానపరమైన విల్‌హెల్మ్స్‌హేవెన్‌మీద 18 శత్రువిమానాలు పడగొట్టబడెను. మరి 16 శత్రువిమానాలను మిత్రపోరాటవిమానాలు నాశమొనర్చెను. 5 అమెరికను విమానాలు మాత్రమే తిరిగి రాలేదు. ఫ్రాన్సులో సెంటు ఆండ్రీడీ ల్యూగ్‌యందలి శత్రువిమానాశ్రయాలను అమెరికను బాంబర్లు ఈవారాళ బాంబుచేసెను. రెండు మధ్యరకం బాంబర్లు మూడు పోరాట విమానాలు తప్పిపోయెను.

## బోగెనువిల్లీ ఆక్రమణ

### న్యూగినీలో జపానునేనల కొత్త సన్నాహములు

వైరతిపసిఫిక్కు, నవంబరు 3:—

అమెరికను నేనలు సాలమను దీవులలో చేరిన బోగెనువిల్లీ దీవిలో ఎంప్రెస్ అగస్టా ప్రాంతంలో కొత్తగా ఆక్రమించిన ప్రదేశములను కట్టుదిట్టము చేసికొనెను. జపాను విమానదళ మెంకటి అమెరికనునేనల ఆక్రమణను అడ్డగించుటకై ప్రయత్నించెను. ఈ నిరోధ సంఘర్షణలో 22 జపానువిమానాలు నష్టమైనవి.

జనరలు మాకార్థరుగారు రిట్లు చెప్పిరి:—

అంతకు పూర్వము సమీపంలో ఉన్న న్యూబ్రిటనుదీవిలోని రాబాలుమీద అమెరికనువిమానాలు తీవ్రమైన విమానదాడి చేసి రాబాలు విమానాశ్రయములోని జపాను విమానములను హెచ్చుగా ధ్వంసం చేసి యుండుటవల్ల బోగెనువిల్లీ దండయాత్రను జపానువారు నిరోధింపజాలకపోయిరి.

రాబాలుమీద జరిగిన అమెరికను విమానదాడిలో అచటి రేవులోని 8 జపాను డెస్ట్రాయరునావలు 8 వర్తకనావలు మునుపబడెను. పైగా 50 వేల టన్నుల జపాను వాకాదళము ముంచబడెను. 40 వేల టన్నుల జపాను వాకాదళము చెడగొట్టబడెను. 67 జపాను విమానాలుగూడా పడగొట్టబడెను వినిగాకవిమానాశ్రయంలోనే నేలమీదనున్న 18 జపానువిమానాలు ధ్వంసంచేయబడెను.

బూకా జలసంధివద్ద 2 జపాను సరకునావలు అమెరికను విమానదాడివల్ల తగలబడెను.

### న్యూగినీ యుద్ధం

న్యూగినీలో ఆస్ట్రేలియను సేనలు ఫిట్జ్‌రీరివద్ద ఇంకనుముందుకు పోవుచునేయున్నవి.

సిడ్నీ, నవంబరు 3:—

మిత్రసేనల సేనాని యగు జనరలు సర్ థామస్ బ్లామీగా రిట్లు చెప్పిరి:—

న్యూగినీలో జపానువారు తమ సైన్యబలమును వృద్ధిచేయుచున్నారు. ఫిన్సుహాఫెన్సువద్ద గట్టి పట్టుదలతో పోరాడుచున్నారు. కాని మనము వారిని కుంభస్థలంమీదనే కొట్టుచున్నాము. రామువర్వా గోయప్రాంతంలో జరిగిన దండయాత్ర చాలా జయప్రదంగానే జరిగింది. ఇచట మిత్రసేనలు మంచి విమానాశ్రయమును ఏర్పాటు చేసికొనుటకు అవకాశములు కలవు. అట్టి ఏర్పాట్లు జరుగుచున్నవి.

### ఆస్ట్రేలియా సమరవ్యూహము మారిపోవును

కాన్బెరా, నవంబరు 3:—

ఆస్ట్రేలియా ప్రధానమంత్రి జాన్ కర్టిన్‌గారు నేడిట్లు చెప్పిరి:—

చాలా ముఖ్యమైన వ్యవహార చర్చలలో నేను పాల్గొనుచున్నాను. జపానువారిని వెనుకకు తరిమివేయుచుండుటలో మిత్రరాజ్యాల యుద్ధతంత్రం కొత్తరూపమును వాటిల్లును. అందుకు ఆస్ట్రేలియా తోడ్పడి పనిచేయును. ఆరుమాసాలలో ఈ యుద్ధతంత్రములో గొప్ప మార్పులు జరుగును. ఆస్ట్రేలియా యొక్క యుద్ధ కార్యక్రమం మారిపోవును.

## అమెరికా బొగ్గుపనివారి సమ్మె

### రూజువెల్టు ఉత్తరువు తిరస్కారం

### ఒకవిధమైన ఒడంబడిక కుదిరెను

వాషింగటన్, నవంబరు 3:—

ఈవారాళ పనిలో చేరాలని బొగ్గుపనివారికి రూజువెల్టు ఆజ్ఞయిచ్చిన ఉత్తరువును పెన్సిల్వేనియాలో పశ్చిమ వర్జీనియాలోను పలు పెద్ద బొగ్గుగనులకు చెందిన పనివారు తృణీకరించి పనికిపోలేదు. 30 వేల మంది పనివారు వుండే అలబామాగనులు కూడా పనిచేయలేదు. ఈ సమ్మె యీ సంవత్సరములో నాల్గవసమ్మె అయియున్నది. సమ్మెవల్ల యీ వారములో ఎక్కువ బొగ్గు తయారగుట సందేహము.

### ఒక విధమైన ఒడంబడిక

పలుమారు సంభాషణలు జరిగినమీదట ప్రభుత్వాధికారి యిచ్చుగారికిని, పనివారి నాయకునికి ఒకరీతిగా ఒడంబడిక కుదురుటవల్ల సాధ్యమైనంత త్వరలో పనివారు పనికి వెళ్లాలని పనివారి నాయకుడు తెలిపెను. నున్నిత బొగ్గుపనివారికి రోజుకు ఒకడాలరు 50 సెంట్లు ఎక్కువగా వేతనమిచ్చుటకు కొత్త ఒడంబడికలో ఏర్పాటుకలదు. పనివారి సంఘము యీ ఒడంబడికను ఏకగ్రీవముగా ఒప్పుకొనెను.

### జర్మను నౌక మునుగుట

మాస్కో, నవంబరు 4:—

బాల్టికు సముద్రంలో 10000 ట. జర్మను రాధారినౌక రష్యానౌకాదళంచే ముంచబడినదని నేడుదయం రేడియో ప్రకటించెను.

## భారతదేశంలో క్షామం

### అమెరికను అనుమానాలు

### కామన్సుసభలో రానున్న చర్చ

లండను, నవంబరు 3:—

కామన్సుసభ సమావేశం కాగానే భారతదేశ కరువు పరిస్థితులగూర్చిన చర్చపై పలువురు శ్రద్ధగ యెదురు చూస్తున్నారు. పార్లమెంటులో పని యెక్కువగ నున్నందున చర్చ దీర్ఘంగా నుండకపోవచ్చును. కాని యిచ్చినంత అవకాశంలోనే అన్నిపార్టీల ప్రతినిధులు సుమారొక 12 మంది మాట్లాడెదరు. అమెరికాగారు, ఇండియా మంత్రి చర్చను ప్రారంభించి ప్రభుత్వం చేసిన పని గూర్చి తెలుపుదురు. పార్టీవులాలెన్సు పారెనునేనువంటి కార్మికపక్షంవారు, సర్ జానువార్ ఫ్లామిల్టి, గడిఫ్రేనికాల్సనువంటి స్వతంత్రవేటివులు, గహంవైటు (లిబరలు) లెస్లి బర్గిను (లిబరలు నేనలు) హోరాబెలిషా (స్వతంత్ర) గార్లు మాట్లాడెదరు. సర్ జాను అండర్సనుగారు కొశాధికారి చర్చకు బదులు చెప్పెదరు.

### తాంసను సూచన

బెంగాలులో ఆహారం పంచిపెట్టుటకు కాలేజి విద్యార్థుల సేవను ఉపయోగించాలని సూచించుచు ఎడ్వర్డు తామ్సనుగారొక సూచన గావించిరి. తాంసనుగారు బెంగాలులో పేదజిల్లాయందు చాల సంవత్సరములు పనిచేసిరి. అచట కరువు తరుచు సంభవించుండేది. కాలేజి విద్యార్థులు మా అందరికన్న ఎక్కువ సేవ చేసినారు." అని తామ్సనుగారు వ్రాసిరి.

కార్నీలియా సొరాబ్జిగారు, బెంగాలీలు బెంగాలులో పండని పంటలు తినేవారు కారు, అటువంటి పట్టుదల విడచి, ఆకలిగొన్నవారు ధర్మసత్రములందు యిపుడు భోంచేయ ప్రోత్సహింపబడవలెను. దీనివలన "ధర్మఖందాలో భోంచేసేవారు" అను క్రొత్త తెగయొకటి యేర్పడగలదని, వ్రాసిరి.

### అమెరికా అనుమానాలు

వాషింగటను, నవంబరు 3:—

వాషింగటను స్టారు అనుపత్రిక ఇండియా కరువుగూర్చి ఆందోళనపడుచు, ఇది బర్మా యుద్ధానికి ప్రతిబంధకమగునేమో నని వ్రాసెను. బ్రిటనుకు యిదివరకు ఇండియాలో నున్న అధికారం ఉంచే యీపాటికికరువు పోయేది. కఠినచర్యలు తీసుకుంటే రాజకీయ ప్రమాదం ఉండునని బ్రిటిషు ప్రభుత్వం భయపడుచున్నది అని ఆపత్రిక వ్రాసెను.

సింగపూరులో "ఇండియా ప్రభుత్వమును" జపాను స్థాపించినవిషయ మాపత్రికవేర్కొనెను. దర్బారులో నేటాలు ఇండియను కాంగ్రెసు కార్యవర్గంవారు ఇండియా హైకమిషనరుతో కలసి ఇండియా కరువు సహాయానికి ధనము ప్రోగుచేయుచున్నారు. సానుభూతిగల యూరోపియనులనుగూడ ఈ సంఘంలో చేర్చుకొందురు.

## సంగ్రామానంతరశాంతి - అమెరికా

(1 వ పేజి తరువాయి)

సమైనదేశాలు)ల పట్ల ఆయనధోరణి ఎటువంటిదో తెలియదు. ఆసమస్యనుకూడ జీవనీయవలె నని యాజెవెల్టుపాలకవర్గంలో సంధ్యాశ్వేషణ చేయదలచిన నిర్లిప్తవాదులు పాత్సుకులై వున్నారు.

ప్రస్తుతం ఆమూడుదేశాలకు రాయబారులంటూ కొందరిని అమెరికా ప్రభుత్వం నియమించివున్నది. రాయబారుల పట్టికలోనుండి ఆ ముగ్గురు వ్యక్తులను తొలగించినాడు, సోవియట్ యూనియనులో అంతర్యాగంగా ఆదేశాలను అమెరికా పరిగణించి నట్లవుతుంది. మాస్కో అభిప్రాయంతో వాషింగటన్ ఏకీభవించినట్లవుతుంది.

పెర్ల్‌హార్బర్ ఉదంతానికి ముందునుంచీ అమెరికానకు లోకోద్ధరణప్రసక్తి పద్దని వాదించినవారే ఈ నిర్లిప్తవాదు లనబడేవారు.

### అనుమానం ఇంకా పోలేదు

అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ పోయినప్పటికీ, అది పోవడంవల్ల అమెరికా కమ్యూనిస్టుపార్టీకి నష్టమే కలిగిందని చతురులు కొందరు ప్రచారం గావించినప్పటికీ, మాస్కో అంటే అమెరికాలో యింకా కొందరికి అనుమానాలు పోలేదు. మాస్కో ప్రకటనలవల్ల, సెనెట్‌లో కొనల్లీ తీర్మానంపై చర్చలు తీవ్రతర మవుతవి. కాని మాస్కో సమావేశపు ఫలితాల ప్రకటనలవలన, అనుమానులవల్ల కలిగిన పరిస్థితిని చాలవరకు ఉపశమింపవచ్చును.

బ్రిటన్, రష్యాల యుద్ధానంతర కార్యక్రమం విషయమైన సందేహాలను గురించి ఇదివరకు దేశంలో కొంత ప్రచారం జరిగివున్నది.

వాషింగటను, నవంబరు 3:—

అంతర్జాతీయ బలప్రయోగం ప్రపంచంలో అవసరమైననాడు, మనుపు బాక్సర్ తిరుగుబాటు (చైనాలో జరిగింది). సమయంలో జరిగినట్లు జరగడం ఉత్తమమని సెనెటర్ కొనల్లీ అభిప్రాయపడుతున్నాడు.

## మాస్కో నిర్ణయం

### సంధి ఒడంబడికతో సమానం

### అమెరికను అధికారుల ప్రకటన

మాస్కో, నవంబరు 3:—

యుద్ధం త్వరగా ముగింపుకావలెనని త్రైరాజ్యసమావేశంలో నిర్ణయించుకొనడం అతి ముఖ్యమైన విషయమని అంటూ రెడ్ స్టార్ పత్రిక నేడు మాస్కోసమావేశాలపై వ్యాఖ్యానించింది. శత్రుశక్తిని సాధ్యమైనంత వేగంగా నిర్మూలించివేయడంలో సోవియట్ రాజ్యప్రజల శ్రేయస్సు, ప్రపంచప్రజా సౌఖ్యం ఇమిడివున్నవనికూడా అన్నది. ఈ పత్రికలోని ఈ వ్యాసాన్ని ఎక్కడెక్కడ వున్న సోవియటు సైనికులు చదువుతారు. మాస్కోసమావేశపు ఫలితాలు సంపూర్ణంగా సంతృప్తికరంగా వున్నవని అభిప్రాయం ఏర్పడినట్లుగా ఇందుమూలాన తెలుస్తున్నది.

### మాస్కో ప్రకటనలు ఒడంబడికతో సమానం

మాస్కో ప్రకటనలు సంధి పత్రములతో సమానము లైనవని, ఇవ్విధంగానే వాటిని పరిగణించవలసి వుంటుందనీ అమెరికా విదేశాంగ కార్యాలయంనుండి ప్రకటించారు. అయితే సంధిపత్రాలను వలె ఈ ప్రకటనలను తిరిగి ఆయాదేశాల ప్రభుత్వాలు ధ్రువపరచ నక్కరలేదట. అంతర్జాతీయ న్యాయశాస్త్ర రీత్యా, రెండుమూడు దేశాలు కలసి ఏకకార్య సాధనకై ఒడంబడిన పక్షంలో, ఆఒడంబడిక ననుసరించడానికి ఆయాదేశాలు బద్ధులై వుంటవి.

### రష్యా జపాన్ సంబంధం మాస్కో ప్రకటనలు

మాస్కోనుండి రష్యా, చైనా, బ్రిటన్, అమెరికాలపక్షాన చెల్లడిన ప్రకటనపై 'వాషింగటన్ స్టార్'లో ఇలా వాఖ్యచేశారు. "జపాన్‌విషయమై రష్యాదీర్ఘమైన అభిప్రాయాన్ని ఈ ప్రకటనలో చెల్లడించలేదు. అయినప్పటికీ జపాన్ కొంత సంకటపడక తప్పదు. ఉత్తరోత్తర యూరప్‌లో వలె ఆసియాలోనూ స్థిరస్థాయికాగల శాంతి స్థాపనకై మిత్రమండలి కలిసి వర్తించబోతుందని మాస్కోప్రకటనలో స్పష్టంగా తెలియకేయడమైనది గదా!"

### సమ్విధములయిన యుద్ధవ్యూహరచన

రాయిటర్ మిలిటరీ విలేఖరి వ్రాసిన ఒక విషయమును సోవియట్ పత్రికలలో విశేషించి ప్రచురిస్తున్నవి. అందులో రాయిటర్ విలేఖరి ఇలాగని అన్నాడు:

"సమ్విధములయిన యుద్ధవ్యూహారచన విషయమై సంపూర్ణమైన తుది నిర్ణయం జరిగింది."

తూర్పునుంచి, పడమటినుంచి, ముగ్గురు కలిసి జెబ్బతీసేసరికి నాజీజర్మనీకి యూరప్‌లోని నాజీ కీలుబొమ్మల ప్రభుత్వాలకు తెలిసివస్తుందనీ, అందుకుగాను సన్నాహాలు జరుగుచున్నవనీ మాస్కో రేడియోలో ప్రకటించారు.

### "యూరప్ పై సర్వాధికారం అముగ్గురిదే కాదు"

మాస్కో ప్రకటనలను బట్టి, రాజ్యత్రయం కలసి యూరప్ ఖండంపై పెత్తనం సమస్తం తామే చలాయించవలెననే సంకల్పంతో వున్నవని ఎవరం అనుకోరాదని ఆస్ట్రేలియామంత్రి ఇవాట్ ప్రకటిస్తున్నాడు. తమతో సంప్రదించకుండా మాస్కో ప్రకటనలను రాజ్యత్రయం ఆచరణయోగ్యం చేయడానికి సాధ్యపడదని మిత్రమండలికి చెందిన ఇతర రాజ్యాలవారందరు కోరవచ్చునట.

### ప్రపంచానికి అభయహస్తం

మాస్కో సమావేశాల ఫలితంగా రష్యా, చైనా, బ్రిటను, అమెరికాల కలయికయూలాన ప్రపంచ మందంతటా అక్షరాజ్యశక్తులు నిర్మూలమైపోగలవనీ, చిన్న రాజ్యాలవారికి కిక భయంలేదనీ, శాశ్వతంగా లోకసంరక్షణకు ప్రాతిపదిక ఏర్పడిందనీ నేడు మాస్కో ప్రకటనలపై "టైమ్స్" పత్రిక వ్యాఖ్యానించింది.

## ఇంగ్లాండుపై శత్రువిమానదాడి

### లండనులో కొద్దిసేపు దాడి

లండను, నవంబరు 3:—

విమానమంత్రినర్గ ప్రకటన యిట్లు తెలుపుచున్నది. నిన్నరాత్రి ఇంగ్లాండు ఆగ్నేయమున యీస్టు ఆంగ్లియా, లండను ప్రాంతములమీద కొద్దిగా శత్రు విమానసంచలనం యుండెను. పటుచోట్ల వేయబడిన బాంబులవల్ల కొద్దిగా ఆస్తి ప్రాణనష్టాలు చేకూరెను. ఒక శత్రువిమానం కూల్చబడెను.

లండనులో హెచ్చరిక వినిపించెను. శత్రుదాడి బహుకొద్దిసేపే జరిగెను. లండను మధ్యభాగమున గుండ్లశబ్దము వినలేదు.

బ్రిటిషువిమానాలు మళ్లీ యీ వారాళ చాలెలు దాటి ఉత్తరఫ్రాన్సువీధికి దాడి చేయలేదు.

## వార్తావళి

మైసూరుమహారాజు జయచామరాజేంద్రుడు వైస్రాయియుద్ధనిధికి మరొక నూరు రూ 10 లక్షల విరాళము సమర్పించిరి.

* * *

ఢిల్లీ మున్సిపాలిటీవారు తరపున 200 బస్తాలు బియ్యము ఈ వారం బెంగాలుకు ఉచితముగా పంచుటకు పంపబడెను.

* * *

విశేషముగా ఆహారపదార్థములు నిండిన ఒక నావ విదేశములనుండి ఒక భారతీయ రేవుకు వచ్చినది. ఇటీవల కొన్ని వారాలలో విదేశాలనుండి ఆహార పదార్థములు తెచ్చిన నావలలో యిది అయిదవది.

* * *

బొగ్గును రేషను చేయుటకు ఒక స్కీము ను అనుమతించి దానిని అమలులో పెట్టే ఏర్పాట్లు జరుగుచున్నవని తెలుస్తున్నది. పరిశ్రమలకు, రైల్వేలకు, ఎనుములకు, ప్రజలకు యెంతవరకు కావలెనో విషయము గా పరిశీలింపబడుచున్నది.

* * *

ఉత్తరమధ్యఇండియాప్రాంతాలలో దేశపంటటికి ఆహారసప్లయికి అత్యంత ముఖ్యమైన రెండో పంటలకు విడతలవండు పాడుచేయకుండా బ్రిటిషు రాష్ట్రాలు 80 భారతీయ సంస్థానాలు కేంద్రప్రభుత్వము చర్యగైనవి.

* * *

అఖిలభారత పెన్షనులు జాతుల ఫెడరేషను కార్యవర్గసభ న్యూఢిల్లీలో నవంబరు 7 వ తేదీని రా॥ బి॥ యన్. శివరాజ్ గారి అధ్యక్షతను జరుగనునియు, గత సంవత్సరం ప్రభుత్వసంఘాలు చేసిన పనిని, సభవారు సమీక్షించి రాబోవు మహాసభకు స్థలమును నిర్ణయింతురనియు కార్యదర్శి తెలుపుచున్నాడు.

* * *

పల్లికు ఆకౌంట్సు కమిటీ నవంబరు 2 వ తేదీని సమావేశమై కేంద్ర రెవిన్యూబోర్డు 1941-42 సంవత్సరపు లెక్కలు ఇండియా ప్రభుత్వపు యితరశాఖల లెక్కల విమర్శించి పరిశీలించెను. నివేదికను ఆలోచించి, సంతకం చేయుటకు యీ కమిటీ మళ్లీ శనివారం గానుక సమావేశమగును.

ఆదాయపుపన్ను వసూళ్లు ఇటీవల చాలా గొప్పవైనవనియు యుద్ధానికి పూర్వముండిన 16 కోట్ల రూపాయల ఆదాయం నిరుడు రూ 78 కోట్లవరకు పెరిగ ననియు, యీ సంవత్సరం బడ్జెటు రూ 102 కోట్లు అనియు లెక్కలు చెలిపెను.

* * *

ఇండియా సర్వసేనాధిపతి జనరలు సర్ కాండ్ ఆచిన్లెక్‌గారు యుద్ధరంగపు పర్యటన ముగించి వచ్చిన తరువాత పంజాబులో బ్రిటిషు భారతీయ సైన్యములను తనిఖీచేసిన పత్రికా ప్రకటన వెలువడుచున్నది. తరువాత వారు విమానంలో కలకత్తాకు వెళ్లి బెంగాలు క్షామబాధితులకు ఆహారము పంచే కార్యమున మిలిటరీవారు యే విధముగా బెంగాలు ప్రభుత్వమునకు సహాయపడవలసినో ఆ వివరాలను స్వయముగా విచారించిరి.

* * *

లాహోరుకు వచ్చిన ఇండియా చక్కెర కంట్రోలరు శ్రీ యన్. సి. మెహతాగారు వారి మధ్యాహ్నం భారతీయ వాణిజ్యసంఘ ప్రతినిధులతోను పత్రికా ప్రతినిధులతోను పంజాబులో చక్కెర సప్లయి పంపకముల విషయమై చర్చించిరి. లాహోరు ప్రజలకు కావలసినంత చక్కెర ఏలాటి కొరతలేకుండా యున్నదని వారు తెలిపిరి. రాష్ట్రీయ ప్రభుత్వాలు మితాయిపదార్థముల గరిష్ఠధరలను నిర్ణయించాలని ఇండియా ప్రభుత్వం సూచన యని నుడివిరి.

* * *

బెంగాలులో కలరా, రక్తభేదులు, విరేచనాలు, మున్నగు రోగాలు, అనేక జిల్లాలలో ముఖ్యంగా నాకాలి, ఫరిద్పూరు, చిట్టగాంగు, రంగ్పూరు, నాడియ, తిప్పేరా, పాట్నా మున్నగువాటిలో ప్రబలముగా నున్నవనే విషయం బెంగాలు ప్రభుత్వానికి తెలిసియేయున్నది. ఈ వ్యాధులను తగ్గించుకు ప్రభుత్వము సర్వవిధములలో ప్లానిక సంస్థలకు మందులు వైద్యులు సప్లయిచేసి తోడ్పడుచున్నది.

### బొంబాయిలో సర్ విజయా

బొంబాయి, నవంబరు 3:—

ఆంధ్రమహాసభాధ్యక్షులు శ్రీ విజయగారు 30 వ తేదీని బొంబాయి కరుదెంచిరి. వారిని శ్రీ న. వ. నరసింహాచార్యగారు, శ్రీ శిష్టా వేంకట్రావుగారును కలుసుకొనిరి. శ్రీ సర్ విజయగారు తిరువాత అదినమునకే శ్రీ దేశభక్త వెంకటప్పయ్యగారిని కలుసుకొనిరి. బొంబాయిలో మూడు నాల్గుదినము లుండెదరు. ఆంధ్రమహాసభ ఈ సంవత్సర మతి వైభవముతో జరిగినందుకు తమ సంతోషమును వెలిబుచ్చిరి. రాయ

# ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

### రాజమహేంద్రవరము

నవంబరు, 2:—అక్టోబరు 31 వ తేదీని ఆర్ట్సుకాలేజీ గ్రౌండ్సులో దిరాజమండ్రి క్రికెట్టు క్లబ్బువారును, గవర్నమెంటు ఆర్ట్సుకాలేజీవారును క్రికెట్టు ఆటఆడిరి. ది రాజమండ్రి కిక్కెట్టు క్లబ్బువారు 22 రన్నులతో గవర్నమెంటు ఆర్ట్సుకాలేజీ వారిని నోడించిరి.

### నర్సరావుపేట

నవంబరు 2:— స్థానిక ఆయుర్వేద సంఘమువారిచే గడచిన మంగళవారము మొదలు 8 దినములు శ్రీ ధన్వంతరి వుత్సవములు మిగుల జయప్రదముగా జరుపబడెను ఈసందర్భమున సహస్రనామార్చన, హరికథలు, ఆరోగ్యమునుగురించి ఆయుర్వేద ప్రాశస్త్యమునుగురించి వుపన్యాసములు జరుపబడెను.

### కొండూరుపాడు

నవంబరు 8:—ఈ తాలూకాలో పోయిన వారము విశేషంగా వర్షాలుపడి తాలూకాలోని అనేక చెఱువులు చాలవరకు, నిండిపోయినవి. ఈ తూరి కొంతవరకు పంటలు సహా పండునను సూచనలు కానవస్తున్నవి ఈ రీతి వర్షము ఈ తాలూకాలో సుమారు 4, 5 సంవత్సరాలుగా రాలేదని తెలియవచ్చినది.

స్థానిక తాలూకాఫీసువద్దనే ప్రజలకు కిరసనాయిలు ఒక్కొక్కరికి ½ సీసా వంతున విక్రయిస్తున్నారు. ఈ కిరసనాయిలు ప్రజలకు సరిగా చాలడములేదు. అదిగాక సీసా 1 కి 0-3-8 అయినప్పటికిని ½ సీసాకు 0-2-0 తీసుకుంటున్నారని ప్రజలు గోల చేస్తున్నారు.

### కడప

నవంబరు 1:— ఈ నవంబరు నెలలో క్రిమినలు సెషన్సు ఈ జిల్లాకోర్టులో లేనందువలన నిన్నటిదినము పబ్లికు ప్రాసిక్యూటర్ గారైన శ్రీ టి. ఎం. శేషాద్రిగారు జిల్లా జడ్జిగారైన శ్రీ ఎ. అనంతరామ అయ్యర్ గారికి తెల్లచేతితువలను ఒసగిరి. పాయంకాలము జడ్జిగారి గౌరవార్థము జిల్లాకోర్టు ఆవరణములో టీ పార్టీ యొసగబడెను. అనేక మంది అధికారులు, న్యాయవాదులు హాజరైయుండిరి.

కడప ముస్లింలీగు సమావేశము అక్టోబరు నెల 31 తేది జరిగెను. అందు మిస్టర్ సి. ఆర్. రజాక్ గారు అధ్యక్షులుగాను, మిస్టర్ ఆలంఖాన్ గారు ఉపాధ్యక్షులుగాను, మిస్టర్ ఖాసింసాహెబ్ గారు కార్యదర్శిగాను, మిస్టర్ సయ్యద్ హుసేన్ గారు సంయుక్త కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి.

# మద్యనిషేధము తొలగింపరాదు

## కడప ముసల్మానుల తీర్మానము

(మా విలేఖరులవద్దనుండి)

కడప, నవంబరు 2:—

దివాను బహదూరు టి. భుజంగరావుగారు, రిటైర్డు జిల్లా జడ్జిగారు కడప మహిళా సమాజ భవనమునకై నూతనముగా మునిసిపల్ హైస్కూలు వద్ద సేకరింపబడిన స్థలములో శంఖుస్థాపన చేసిరి:—

అంజుమాన్-ఇస్లాంసంఘ యాజమాన్యక్రింద మొన్నటిదినము బార్ అట్-లా ఏ. యస్. కృష్ణస్వామిగారి యాజమాన్యము క్రింద కూడిన బహిరంగసభలో ఈ జిల్లా మండి, ఈ కఱువుకాలములో మద్యపాన నిషేధచట్టమును తొలగింపకూడదనియు, వంటచెరుకులకై చాల కష్టముగా యున్నందున జిల్లాకలెక్టరుగారు వెంటనే కంట్రాక్టుదారులను పలుప్రదేశములలో దుకాణములను తెఱచి ప్రజలకు కంట్రోలు ధరలకు వంటచెఱుకులు విక్రయించుటకు ఉత్తరువు చేయవలెననియు, ఈ పట్టణములో త్రాగనీటికి చాల కష్టముగా యున్నందున—ఉద్యుచ్ఛక్తి కంపెనీవారు వారికి సప్లయి చేయబడు నూనె—ప్రజలను నీటిసప్లయి చేయుటకన్న ఇతర పనులకు వుపయోగించుకూడదనియు, స్థానికగార్నమెంటు ఆస్పత్రిలో తెలుగు తెలియని ముస్లింల ఉపయోగార్థము ఒక ముస్లిం కౌంపౌండరును నియమింపవలెననియు, ముస్లింలకుగాను స్టాండర్డు గుడ్డలు విక్రయించుటకై ప్రత్యేక దుకాణములను పెట్టవలెను తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను:-

## అమలాపురంలో చౌకధరల డిపోలు

అమలాపురం, నవంబరు 2:—

నిన్నటి సాయంత్రం 5 గంటలకు శ్రీ ఆండర్‌వుడ్ సతీమణి (డి. పోలీసు సూపరింటెండెంట్‌గారి భార్య (యిక్కడకు వచ్చి చౌకధరల డిపో ప్రారంభోత్సవము జరిపిరి. శ్రీ అమీరుద్దీన్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు అగ్రాసనాధిపత్యము వహించిరి. మరియు యీ చౌకధరల డిపోలు మిత్తం ఆదించిన నాటకమునకు వచ్చులైనవి. 8000/-లలోనూ 2000/-లు అమలాపురం డిపోకున్ను మిగతా సొమ్ము కొమరగిరిపట్నం డిపోకున్ను యివ్వబడెను,

సభానంతరము వైట్ ఆఫ్ ఆండ్రాస్ వారిక్లబ్‌లో అల్పాహారవిందు చేయబడెను. శ్రీ అండర్‌వుడ్ సతీమణియు, డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, తహసీల్దారుగారు కొమరగిరిపట్నం వెళ్లి అచ్చటగూడ చౌకధరల డిపోను ప్రారంభించిరి.

# కొల్లేరు ముంపు నివారణ స్కీము

## బుడమేరు తమ్మిలేరు ప్రాజక్టులను వెంటనే నిర్మించాలి

(మా విలేఖరులవద్దనుండి)

బెజవాడ, నవంబరు 1:—

కృష్ణాజిల్లా రైతుసంఘం అధ్యక్షుడు ఆ. వం. పి. రామారావుగారు, పశ్చిమ గోదావరిజిల్లా రైతుసంఘం అధ్యక్షులు పేరేటి వెంకటరత్నంగార్లు ఇట్లు వ్రాయుచున్నారు.

బుడమేరు, తమ్మిలేరు, వరదచలవల్లను, కస్పులేరు వెడల్పులేక వచ్చిన ముంపువెంటనే లాగలేకపోవుటవల్లను, కొల్లేటి ముంపువల్ల ప్రతిసంవత్సరం పశ్చిమగోదావరిజిల్లా భీమవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు తాలూకాలు, కృష్ణాజిల్లాలో కైకలూరు, గుడివాడ, గన్నవరం తాలూకాలలో గొంతభాగంలోను సుమారు 60 వేల యకరాలు పంట నష్టపడుచున్నది.

దీనినిగురించి రైతుసంఘాలు, రైతులు చేసిన కృషిఫలితంగా ప్రభుత్వం బుడమేరు, తమ్మిలేరు ప్రాజక్టులు నిర్మాణంచేసి, ముంపు నివారించుటతోపాటు సుమారు 50 వేలయకరాలు కొత్తగా సాగులోనికి తెచ్చుటకు నిర్ణయించారు. ఈపనిని ప్రారంభించి బుడమేరుప్రాజక్టుకు సర్వేవగైరా చాలవరకు చేసి తాత్కాలికంగా ఆపుచేసియున్నారు. ఈ ఆపుదలకు చూపించిన కారణములు ఉద్యోగులకొరత ప్రధానంగా వుంది దానికి రాష్ట్ర రైతుసంఘంవారు కొన్ని సూచనలను యిచ్చియున్నారు.

ఈ ముంపు రైతులు ఉభయజిల్లాలవారు సందోళనచేసి ప్రభుత్వమును వత్తిడిచేస్తేగాని వెంటనే స్కీమును అమలు జరుపుటకు పూనుకోరు. యింకుకుగాను ఉభయజిల్లాల ముంపురైతులకు అందుబాటులో నుండుకోట ఒక సమావేశము జరుపుటకు తగిన ప్రయత్నములు జరుగుచున్నవి. ఆ మహాసభ వచ్చుబు చివరవారంలో జరుగుతుంది కనీడీ, స్థళం, అధ్యక్షులు ముందు తెలుపబడుతారు.

గనుక యీ ముంపు ప్రదేశాల రైతులు, రాష్ట్ర పాగుకాబడే ప్రదేశ రైతులు విరివిగా మహాసభలో పాల్గొని తమ కోరికలు ప్రభుత్వానికి తెలుపుకుని, స్కీమును వెంటనే అమలు జరుపుటకు గాను బుడమేరు తమ్మిలేరు ప్రాజక్టుల నిర్మాణం కొనసాగించుటకు వత్తిడి తేవలసి యున్నదని కోరుచున్నాము.

## కాకినాడ రజక విద్యార్థి సహాయ సంఘం

కాకినాడ, నవంబరు 2:—

కులవృత్తిచేసుకొనుటకు కావలసియున్న 1. సోడా, 2 నీలిమందు, 3 బొగ్గులు, 4. సబ్బు దొరకుటకు పడుచున్న యిక్కట్లను బాపుటకుగాను బ్రహ్మానంద మందిరమునందు గత 30 తే మధ్యాహ్నము కాకినాడ రజక విద్యార్థి సహాయ సంఘం యొక్క సభ రాజమండ్రి కోటపరేటివ్ హౌసుటీల డిప్యూటి రిజిస్ట్రారువారగు శ్రీ కె. రామారావునాయుడుగారి అధ్యక్షతన క్రింద జరుపబడెను. సీనియరు యిన్‌స్పెక్టరుగారగు శ్రీ కె. ఆదినారాయణగారున్నూ రిజిస్ట్రారుగారున్నూ కోటపరేటివ్ యొక్క సారాంశములు చెప్పి 1932 వ సంవత్సరం నం. 2 రు చట్టము ఇండియా క్రింద పరపతి సంఘం స్థాపించుటవలన కలుగు లాభములన్నూ పై సరకులు సులభముగా పొందుటయు కలుగునని చెప్పియుండిరి. ఒక ఛాయాపటము కూడా యీ సందర్భములో తీయబడెను. సంఘంవారు, వారి జాతిలోగల పేదవిద్యార్థులకు 1943-44 సం. రం నకు బుక్కులు జీతములుకూడా శాంక్షను చేయుండిరి. (స్వ. వి.)

## హిందూపురంలో కలరా

హిందూపురము, నవంబరు 3:—

ఈ పురమున నానాటికీ కలరా వ్యాధి ప్రబలి మరణాలు సంభవిస్తున్నందువలన స్థానిక హిందూసోదరులు దేవాలయాల్లోనూ, పురవీధుల్లోనూ, ముస్లిం సోదరులు మసీదులందునూ, తదితర చిన్నవీధులలోనూ ప్రతిరోజు రాత్రిపూట దైవప్రార్థనలు విరివిగా జరుగుతున్నారు.

## సారస్వత సంఘం

హిందూపురము, నవంబరు 3:—

2 తేదీ "సారస్వత సంఘసమావేశము" శ్రీమాన్ విద్వాన్ కె. సూర్యనారాయణ శర్మగారి అధ్యక్షతను జరుపబడెను.

"తెనుగుతల్లి" కవితనుగూర్చి శ్రీ లలిత కవి మలుగూరు టి. సరుమూర్తిగారును, "భాషాతరంగము" అను విషయమై శ్రీ విద్వాన్ పి. హనుమంతాచార్యులవారు, "గ్రంథపరిచయము" విషయమై శ్రీ యం. వంకటరామశాస్త్రులవారు, "భాషాపోషకు" లనుగూర్చి శ్రీ అవ్వారి హనుమయ్య (ధర్మప్రచారకులు) గారును "గ్రంథసంకేళి"ములనుగూర్చి శ్రీ దు. కృష్ణయ్యగారును విపులంగా ఉపన్యసించిరి.

# ఆంధ్రవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరు

## తాత్కాలికముగ ఎల్. సుబ్బారావుగారు పనిచేసెదరు

(మా విలేఖరుల వద్దనుండి)

బెజవాడ, నవంబరు 2:—

ఆంధ్రయూనివర్సిటీ వైస్‌ఛాన్సలరుగారైన కట్టమంచి రామలింగారెడ్డిగారు శలవు స్థానములు, శ్రీ లక్కరాజు సుబ్బారావుగారు వైస్‌ఛాన్సలరుగా పనిచేయుదురని తెలియుచున్నది. రెడ్డిగారు శరీర అనారోగ్యమువల్ల అయిదు నెలలు శలవుపెట్టిరి.

## వెదనందిపాడు గ్రామాలలో మలేరియాజ్వరము

పొన్నూరు, నవంబరు 2:—

వల్లూరు, వంగిపురం, తల్లిపాడు, నేపాడు వరగాణి, వెదనందిపాడుమొదలైన 20 గ్రామములలో విపరీతముగా మలేరియా జ్వరములవల్ల ప్రజలు బాధపడుచున్నట్లును పరుమూరు గ్రామములో "బ్లాక్" జ్వరములవల్ల చాలామంది చనిపోయినట్లును ఇతర గ్రామములలో నూటికి 80 మందికి పైగా చలిజ్వరములవల్ల బాధపడుచున్నారనియు వైద్యసౌకర్యములు బొత్తిగా లేవనియు కొన్ని కుటుంబములు గంజికాచిపోసేటక్కలేక అల్లాడిపోవుచున్నారనియు ఈ చలిజ్వరములవల్ల ప్రతియింటిలో 4, 5 పడకలు వున్నవి.

యీ వ్యాధులు ప్రబలముగా వున్నందున పనిపాటలకు మనుష్యులు దొరకుటలేదు. యిక వచ్చేవి వ్యవసాయపు పని రోజులగనుక ప్రభుత్వమువారు వెంటనే చర్య తీసుకొని వ్యాధి నిర్మూలనమునకు పూనుకొని రైతుపనులకు ఆటంకములు లేకుండా చేయవలయునని ఆంధ్ర దేశగ్రంథాలయ ప్రచారకులగు విద్వాన్ శ్రీ పరుచూరు వెంకయ్యగారు అధికారులకు విజ్ఞప్తి చేసిరి.

## నవ్యకళాసమితి వార్షికోత్సవం

రాజమహేంద్రవరము, నవంబరు 2:—

శ్రీ నవ్యకళాసమితి ప్రథమ వార్షికోత్సవము అక్టోబరు 30, 31 తేదీలలో జయప్రదముగా జరుపబడెను. మొదటిరోజున తిరుపతి యాత్రా కాంగ్రెసు భవనములోను, రెండవ రోజున పిఠాపురం లింగపురమండిరములోను సభలు జరిగెను. శ్రీయుతులగు విస్సా అప్పారావు, వికొండల వెంకట్రావు, పేపా శ్రీరాములు, కళ్లూరపుల శివశంకరశాస్త్రిగార్లు సభలకు అధ్యక్షతవహించిరి.

శ్రీయుతులగు పిలకా గణపతిశాస్త్రి, పంగళి వెంకట్రామయ్య, నేదునూరి గంగాధరంగార్లు, తదితరులు, శ్రీమతి పులవర్తి కమలాదేవిగారు ఉపన్యసించిరి.

శ్రీ కోట సుందర రామశర్మగారు, "నవ్యకళ" అను పత్రికను బహిర్గతము గావించిరి.

ఏకపాత్ర అభినయముతో, ఆర్కెస్ట్రాతో, "వారసులు" అనునాటక ప్రదర్శనముతో సభముగిసెను.

## మదనపల్లిలో జాతీయైక్యతా వారం

మదనపల్లి, నవంబరు 3:—

"జాతీయైక్యతావారము" ను జరుపుటకై మదనపల్లి కమ్యూనిస్టు పార్టీవారి యాజమాన్యమున నిన్నటిదినం సాయంకాలమందు చాయితీబోర్డు పార్కులో శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారి అధ్యక్షతను ఒక పౌరసభ జరిగెను. భారతీయులకు జాతీయ ప్రభుత్వము కావలెననియు, దేశ నాయకులను వెంటనే విడుదల చేయవలెననియు, ప్రస్తుత పరీక్షలలో ముస్లింలీగు కాంగ్రెసులకు సమానత అవసరమనియూ చెప్పుచూ శ్రీయుతులు నరసింహారెడ్డి, డి. సీతారామయ్యగార్లు ఉపన్యసించిరి. సమావేశమునకు పూర్వము ఎర్రజెండాతో పురవీధులందు మెరవణి గావించిరి. (స్వ. వి.)

## యువజనసంఘసభ్యుల అరెస్టు

నర్సరావుపేట, నవంబరు 2:—

గడచిన శనివారమున స్థానిక యువజనసంఘసభ్యులు బహిరంగసభ జరుపుటకు పూనుకొనుటతో పోవుచుండగా శ్రీ మహాంకాళి సుబ్రమణ్యం, మరి 8 మందిని పోలీసుగారు అరెస్టుచేసి కెయిలునందుంచిరి.

## శ్రీ మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ

నర్సరావుపేట, నవంబరు 2:—

నర్సరావుపేట, కొండవీటిరెడ్ల చరిత్రమును, చంద్రహాసీయము అను నాటకము మొదలగు గ్రంథములు వ్రాసిన చరిత్రకారుడు, కవి, శ్రీ మద్దులపల్లి గురుబ్రహ్మశర్మగారు తమ 68 వ యేట గడచిన మంగళవారము స్వర్గస్థులైరని తెలుపుటకు మిగుల చింతిల్లుచున్నాము.

## అద్దంకి శ్రీరామమూర్తిగారికి సన్మానం

ఏలూరు, నవంబరు 3:—

నాట్యకళాకోవిదులై, బాగవతుల నందిన శ్రీ అద్దంకి శ్రీరామమూర్తిగారిని 6 వ తేదీన సన్మానించుటకు ఏలూరుపౌరులు నిశ్చయించిరి. శ్రీ మోచర్ల వియ్యన్న పంతులు అధ్యక్షతవహించి నలంకరించెదరు. అని ఆహ్వానసంఘంవారు తెలుపుచున్నారు.

# స్టాంపుడ్యూటీ-కొత్తరేటు

## అక్టోబరు 1-కి పూర్వపు పత్రాలకు వర్తించదు

పెదముత్తేవి, నవంబరు 2:—

కృష్ణాజిల్లా ఆంధ్రసభ కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు:—

అక్టోబరు ఒకటవ తేదీలోపుగా వ్రాయబడియుండి రిజిస్టరుకాని క్రయములు రెజిస్టేషన్ మొదలగు దస్తావేజులకు రెట్టింపు స్టాంపు డ్యూటీ పెట్టవలెనని మా జిల్లాలోని కొందరు సబు రిజిస్ట్రారులు రైతులను నిర్బంధించుచున్నట్లున్నూ 1 వ అక్టోబరుపిమ్మట హెచ్చించినట్లు ప్రకటించిరేగాని లోగడ వ్రాసిన వాటి విషయమై స్పష్టమైన ప్రకటన లేనందువల్ల ఇట్లు జరుగుచున్నదనియు స్పష్టముగా ప్రకటించమని మద్రాసు ఇనస్పెక్టరు జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషనువారిని కోరగా వారు "1943 సంవత్సరం 1 వ అక్టోబరు తేదీలోపుగా వ్రాయబడిన దస్తావేజులకు ఎక్కువస్టాంపు పెట్ట నవసరములేకయే రిజిష్టరు చేయించుకొనవచ్చునని, మీ జిల్లాలో కొందరు సబురిజిస్ట్రారులు చేయుచున్న ఆక్రమములను గురించి కూడ విచారించుచున్నారు." అనియు జవాబు పంపిరి. గాన 1 వ అక్టోబరు లోగడ వ్రాసిన దస్తావేజులు 4 నెలలవరకును రిజిష్టరు చేయించుకొనవచ్చును. వాటికి రెట్టింపుడ్యూటీ పెట్ట నవసరములేదు. ఒకవేళ ఏ సబురిజిస్ట్రారుగారు అయినను దస్తావేజులను రిజిష్టరు చేయక నిరాకరించిన సదరువిషయము బందరులోని జిల్లాఆంధ్రసభ కార్యాలయమునకు తెలియపరచిన అందువిషయమై చర్య గైకొనుటకు తోడ్పడుదురు.

# మదరాసు ధరలు

## వేరుసెనగ

మద్రాసు, నవంబరు 4:—

| | | |
|---|---|---|
| (581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు) | | |
| క్రొత్తరకం మెషీన్‌పప్పు ఆఫీసురకం | 74-8-0 | 75-8-0 |
| ,, ,, ,, | | |
| శేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం స్టాపులేదు ఎక్సుపెల్లర్ (Inclusive of sales tax) Rs. | 160-0-0 | 162-0-0 |
| టింగాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి | | 17-6-9 |
| ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం | | 205-0-0 |
| పక్కి | | |
| కాన్పూరు | 43-15-3 | 46-5-9 |

## బంగారు వెండి ధరలు

| | | |
|---|---|---|
| చెన్నపురి, నవంబరు 4:— | | 1-0 కం. |
| పవరను 1-కి | (టోకు ధర) | 53-8-0 |
| పవరను 1-కి | (చిల్లర ధర) | 58-12-0 |
| పెట్లా బంగారు | (తులం) | 78-0-0 |
| గోల్డు మూసా తు 1-కి | | 77-0-0 |
| సీమవెండి తులము 100-కి | (రేటు) | 120-0-0 |
| వెండి తులం | 1-కి | 1-3-6 |

# మదరాసు రేడియో

(5-11-1943 శుక్రవారం)

(వి. యు. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 రాజలక్ష్మి పట్టమ్మాళ్.

మ. 1-0 స్త్రీలకై తెలుగులో ప్రసారం 1-40 రికార్డులు. 2-10 రాజలక్ష్మి పట్టమ్మాళ్. 2-30 హైస్కూళ్లకై ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై ప్రసారం. 5-05 రికార్డులు. 5-30 ఏ. యస్. చంద్రశేఖరయ్య (వీణ) 6-15 రికార్డులు. 6-45 జంత్రసమ్మేళనం. 7-0 టి. ఆర్. సోమసుందరం మొదల్యారు. 7-45 శశిరేఖ తమిళమున ప్రసంగం. 8-0 ఏ. యస్. చంద్రశేఖరయ్య (వీణ) 8-45 తమిళనాటకం. 9-0 వి. గోవిందస్వామినాయకరు (ఫిడేలు) 9-45 ప్రపంచ వ్యవహారాలు (బి. బి. సి.) 10-0 నుండి 10-30 టి. ఆర్. సోమసుందర మొదల్యారు.

(60.98; మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగులో వార్తలు.

(48.73 మీ.) సా. 4-30 నుండి 6-15; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె. 7-0 యస్సెనిమర్క (తెలుగు) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-15 మదరాసు 1 లో వలె.

(60.98 మీ.) రా. 9-30 నుండి 10-30 వర్తమానాల కుప్పు వీరభాషు వయ్యా శాస్త్రి కాలక్షేపం.


మీ శరీరమును మిసమిసలాడునట్లుంచుకొనుడు...

పియర్సు సౌందర్యవికాస రహస్యము సర్వసాధారణమైనదే. మీ చర్మాన్ని శుభ్రపరచి మృదులపరచి, బలపర్చును. పియర్సు యొక్క పుష్కలమైన నురుసు మీ రోమ కూపాలలోకి చొచ్చుకుని, వాటిలోని కల్మషాన్నంతా పోగొట్టును. అందులో కలసిన గ్లిసరిన్ మీ శరీరానికి హాయిగొలిపి, సూక్ష్మమైన పగుళ్లను పోగొట్టును. చర్మానికి క్రొత్త అందమును, మృదుత్వమును చేకూర్చును. అటువైన పియర్సు, మనోహరమైన సువాసనను, చలువదనాన్ని కలిగించును.

పియర్సు సబ్బు

TG. 29-188 A. & F. PEARS LIMITED, ISLEWORTH, ENGLAND



MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.

Post Box No. 630. :: Tele: 'OVERMATCH'






కోహినూరు వజ్రానికి సాటిలేనట్టుగానే కోహినూరు గాలిపటం, ఫిషింగు ట్యూబులు, కుట్టు దారములు గూడ శ్రేష్ఠతలో సాటిలేనివని మీరు గ్రహించగల్గుదురు.

kohinoor

వివరములకు:
నహాల్‌చంద్ లాలూచంద్,
బారియా బిల్డింగు, పైకోని, బొంబాయి.
సాదర్ బజారు, ఢిల్లీ.

KM 25



వేంకటేశ్వరఆయుర్వేదనిలయం
చింతలూరు. ఆలమూరు. పోస్టు. మా॥ గోదావరి
శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 80 బ్రాంచి ఆఫీసులు లభ్యమగుచున్నవి



పోడిమితో సరియైన బిడ్డల ఆహారము

గ్లాక్సోలో పాలుగాని, చక్కెరగాని కలప నక్కరలేదు. వేడి నీళ్లలో కలిపిన చాలును. అందులేత యిది మీరు కొనగలిగినట్టి, పోడిమిమైన చిడ్డల ఆహారము.

Sunshine Glaxo

వర్తకులందరివద్ద దొరకును.

సన్‌షైన్ గ్లాక్సో GS



జాగ్రతగా వుండండి

...కొంతమంది వర్తకులు ఆఫ్‌గన్ స్నో ఖాళీ బడ్లను పోగుచేసి, వాటిని యేదోనాశిరకంస్నోతో నింపి ఆఫ్‌గన్ స్నో అని అమ్ముతున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్సుతో ప్యాకుచేసి, యిప్పుడు నలుపు, తెలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మలో చూపిన మాదిరి అంటించుచున్నాము. ఆఫ్‌గన్ స్నోను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు కదల్చకుండా వున్నది లేనిదీ చూచి మరీకొనండి

Manufactured by: E.S. PATANWALA, BOMBAY.12.
SOLE AGENTS:—
PATANWALA LTD.
BOMBAY, 3.

## తూర్పు ఇండియారంగం: ప్రధాన సైనికోద్యోగి

### లెఫ్ జన్ మెయిన్ గారి నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 3:—

ఒక ప్రభుత్వ ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

రాజుగారు లెఫ్ జన్ ఏ. జి. ఒ. యం మెయిన్ గారిని తూర్పు ఇండియా రంగానికి ప్రధాన సైనికోద్యోగిగా నియమించుటకు అంగీకరించారని తెలుపబడుచున్నది.


## బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

మద్రాసు, నవంబరు 2:—

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ సెక్రటరీ హెచ్. హెచ్. మిస్త్రీగారు ఇటీవల వ్యాపార సందర్భమున మద్రాసు, గుంటూరు, తెనాలి, క్విలన పట్టణములను దర్శించిరి. ప్రతి చోట సొసైటీ ప్రతినిధులును ఊరిపెద్దలను వారిని ఉచితరీతిని సత్కరించిరి. గతనెల 27 వ తేదీన మిస్త్రీగారు సేలం వచ్చినపుడు సొసైటీ ఛీఫ్ ఏజంట్లను ఎస్. ఎ. రామస్వామి అండ్ బ్రదర్సువారును, స్థానిక ఏజంట్లువారికి వెండికాస్కెట్టులో స్వాగత పత్రము సమర్పించిరి. 29 వ తేదీన మ్యూనిసిపలు హైస్కూలు భవనమున ఎస్. ఎ. రామస్వామి బ్రదర్సువారు మిస్త్రీగారికి పెద్ద విందు చేసిరి. ఆ సందర్భమున మిస్త్రీగారి పర్యటన కాలమున సొసైటీకి వచ్చిన రు. 2,50,000 ల వ్యాపారమువారికి బహూకరించిరి మిస్త్రీగారు గత నెల 30 వ తేదీన సేలంనుంచి మద్రాసుమీదుగా బొంబాయికి వెళ్ళిరి. వారికి స్టేషను వద్ద రామస్వామి అండ్ బ్రదర్సువారును, సొసైటీ పట్టాదారులును పుష్పమాలలతో వీడ్కోలునొసగిరి.



"లివరైట్"
పిల్లల కడుపులో బల్లవ్రేవికి


## జిన్నాగారిని కొట్టిన కేసు

### ముద్దాయి నేరస్థుడనని జూరీనిర్ణయం

ముద్దాయికి 5 సం॥ శిక్ష

బొంబాయి, నవంబరు 4:—

జిన్నాను హత్యచేయుటకు యత్నించి రఫీకు సబీరు మజాంగాని (26) నేరస్థుడని జూరీ ఏకగ్రీవంగా తెలుపుటచే, బొంబాయి హైకోర్టుజడ్జి బ్లడ్జనుగా రాత్రికి 5 సం॥ల కఠినశిక్ష విధించిరి.

### ముద్దాయి వాఙ్మూలం

నిన్నటిదినం కేసు విచారణ ప్రారంభింపబడినపుడు జిన్నాగారిని ముద్దాయి యింకను క్రాసుపరీక్ష చేయుట వినుటకై కోర్టుమందిరం నిండిపోవునట్లు జనం వచ్చిరి.

ముద్దాయి జిన్నాగారిని అనేక ప్రశ్నలు వారి డ్రెసుఖరీదుగూర్చి లీగు రాజకీయాలు గూర్చి మహమ్మదీయ మతంగూర్చి అడుగుచుండెగా అవన్నీ కేసుకు సంబంధించినవి కావని జడ్జి అడుగ అనుమతించలేదు. జిన్నాగారు లీగు అధ్యక్షులగుటచేతను తాను లీగు సభ్యుడ నగుటచేతను ప్రశ్నించుటకు అవకాశం యిమ్మని ముద్దాయి కోరెను. అవన్నీ వేరొకపుడు వేరొకచోట అడుగ దచ్చని జడ్జిగారనిరి.

లాహోరుజిల్లా ముస్లిములీగు ప్రచార కార్యదర్శిగ ముద్దాయి ఉన్న విషయం జిన్నాగారు తనకు తెలియదనిరి.

కత్తిని మోటారుడ్రైవరు మొదటిసారి జిన్నాకు చూపినట్లును ముద్దాయిచేతులో కనబడినట్లు చెప్పినట్లును జిన్నా కార్యదర్శి గదిలో ముద్దాయిని జిన్నా చూడగనే కోపించుకొని తిరిమివేయుటకు ప్రయత్నించెనని యు ముద్దాయి నూహించుచున్నాడు, రెజమేనా యని కోర్టువారడుగ జిన్నాగారదంతా అబద్ధమనియు ముద్దాయిని పట్టుపన్న తరువాత అతనిని హింసించరాదని తన కాఖరులకు చెప్పి తన కార్యదర్శిని పోలీసుకు తెలిపోను చేయమని కోరితిననని జిన్నాగారు తెలిపిరి.

సయ్యదు జహీరులు జిల్లానిగారు, కొన్ను స్టాండర్డ్సుగ్రూపు రాష్ట్రీయ అర్జనైజరు కరువాత విచారింపబడెను. తాను ముద్దాయి జిన్నా యుదంతం జరిగిన పదిహేను రోజులక్రిందట చూచితిననియు, పని లేదంటే పని యిప్పించి, బసలేదంటే కాక్సారు ఆఫీసులో బస యిప్పించితిననియు చెప్పిరి. కాక్సారునాయకుని ప్రణాళిక ననుసరించి తాను జిన్నాగారికి లేఖరాసి యితరులను వ్రాయమని కోరితిననిరి. జులయి 27 వ తేదీన జిన్నాగారిపై యత్నము వార్త చదివితిననియు, మరునాడు తన ఆఫీసు పోలీసులు సోదాచేసి జిన్నాగారికి ఉద్దేశించిన పైకోట్టయిలు ఉత్తరాలు తీసుకొనిరనియు చెప్పిరి.

పోలీసు ఉద్యోగులు కొందరు విచారింపబడిన పిదప ప్రాసిక్యూషను కేసు ముగిసెను.

### ముద్దాయి వాఙ్మూలం

ముద్దాయి వాఙ్మూలమునందు 1939 వరకు తాను జిన్నాగారి అనుచరుడుగ లీగు సభ్యునిగా విశ్వాసంతో పనిచేసి, తరువాత లీగు రాజకీయాలతో అసంతృప్తి చెంది రాజీనామా నిచ్చితినని తెలిపెను. 1940 లో జిన్నాగారికి సన్మానం ఏర్పాటుచేయు కార్యక్రమంలో లాహోరులో తోడ్పడుచుండెగ కాక్సారు అల్లరుల సందర్భము తనను అరెస్టుచేసి, లీగుప్రముఖు డొకడు వ్రాసినలేఖ తనవద్ద నుండుటచే విడిచిరి. ఇండియాలో మహమ్మదీయుల స్థితికి చాలా ఆశాభంగం చెంది తాను జిన్నాను చూడవలెనని ఆశించుచుండెను.

1942 జూనులో డిఫెన్సురూల్సుప్రకారం అరెస్టుచేసి 2 నెలలయినాక విడిచిరి. చాలా రాష్ట్రాలు తిరిగి యీ యేడు జూనులో బొంబాయి వచ్చెను. జులయిలో జిన్నాగారు వస్తున్నారని విని స్టేషనుకు వెళ్ళి అనేకమంది వారికి స్వాగతమీయరాగా నూచెను. అచట జిన్నాగారి నొఖరును కలుసుకొని జిన్నాను చూడవలెనని యుంది అనగానే జిన్నాగారి బసకు రమ్మని ఆతను సూచించెను.

జులయి 26 న జిన్నాగారింటికి పోగా, కాఖరు చూసి పోల్చి, కార్యదర్శి గదిలో సర్చీయిచ్చి కూర్చుండబెట్టెను. జిన్నాగారితో ఏమి చర్చింపవలచితివో అవన్నీ రాసియిమ్మని కార్యదర్శి కోరగా వ్రాయుచుండగా జిన్నాగారు వచ్చిరి. యిద్దరు లేచి సలాం చేసిరి. కార్యదర్శి చెప్పిన మీద టజిన్నాగారు ఇంగ్లీషులో తనను గది విడిచి పొమ్మని చెప్పుచు ద్వారం చూపించిరి ను హమ్మదు ప్రవక్తప్రతినిధివగుటచే నా మాట వినవలెనని కోరుచున్నానని ఉర్దులో అంటిని. మరల ఆతడు పొమ్మనెను. మేము వన్న కాయకునిగ చేసితిమి. నీవే నన్ను మాటాడనివ్వకున్న ఎవరితో చెప్పుకొందును అని అంటిని.

### "నేను తిరిగి కొట్టితిని"

జిన్నాగారు ముద్దాయి చేయిపట్టుకొని త్రోసివేసిరి. ముద్దాయి విదిలించుకొని నా కార్యదర్శి ముద్దాయిని గెంటుటకు ప్రయత్నించగా ఒక్కతోపు తోసేసరికి పడిపోయెను. జిన్నాగారు తలపై దెబ్బకొట్టిరి. ఇంతలో వెనుకనుండి నాఖరు తల చెక్కుకుద్దెను. అతన్ని ముద్దాయి గుద్దేసరికి నేలపడెను. జిన్నాగారు మరల కొట్టేసరికి ముద్దాయి పిడికిటితో జిన్నాను కొట్టేసరికి పడిపోయిరి. ఇంతలో డ్రైవరు వేరొకరు తనను ఆగచిత్రేసియుంచిరి. పోలీసులు వచ్చిరి. అని ముద్దాయి చెప్పెను.

ఇంకేమయిన చెప్పదలచితివా యని కోర్టువారడుగ, కత్తికున్న రక్తం జిన్నాగారిదా యింకెవరిదేనా అని అతడడిగెను.

కోరు:—ప్రాసిక్యూషనువారి కిది ముంగుకేసులలో పనికివచ్చు నూచన.

సాక్షులు గలరా యని యడుగగ, జిన్నాగారింటిలో జరిగిన దానిగూర్చి తనకెవరూ సాక్షులు లేరుగాని, జిన్నా పలన యిట్లా జరిగిన యితరులు గలరనిరి. వారికేసుకి అవసరమని జడ్జి అనెను.

ప్రాసిక్యూషను పక్షాలు కె. ఎ. సోంజిగారు ముద్దాయి చెడ్డవుద్దేశంతో నేరం చేయుటకు వచ్చి యిపుడీ కథ అల్లుకున్నాడు, అతనిపుడు లీగు సభ్యుడన కానెను. కాని అతనిపద్ద కోటుకి తగిలించి సభ్యత్వపు కార్డుంచుకున్నాడు. దాని ద్వారా జిన్నాయింట్లో ప్రవేశం సంపాదించెను. మారుపేరుతో ముజఫరుఖానా యనుండెననియు చెప్పిరి. నాటికి కోర్టు ముగిసెను.

## వైస్రాయిగారి సంచారం

ఢిల్లీ, నవంబరు 4:—

వైస్రాయిగారు శీతాకాలంలో సంచారంచేయ నిశ్చయించిరి గాని వివరములు యింకను నిశ్చయంకాలేదని తెలియుచున్నది. వైస్రాయిదంపతులు బ్రిటిషు ఇండియా రాష్ట్రములన్నింటిని మార్గానికి చేరువగనుండు కొన్ని సంస్థానాలను చూడదలచిరి. యుద్ధపరిస్థితులలో రైళ్లకు యెక్కువ పని కల్పించకుండుటకై వారు విమానాలపైనే సంచారం చేయుదురు. డిశంబరులో కలకత్తాయందు జరుగు ఆసోసియేషను చేంబర్సు వార్షిక సమావేశ ప్రారంభోత్సవం జరిపెదరు.

### ఆంథోని ఈడెన్ కార్డెల్ హల్ మాస్కోనుండి ప్రయాణం

లండను, నవంబరు 4:—

బుధవారంనాడు ఆంథోని ఈడెన్, కార్డెల్ హల్ మాస్కోనుండి ప్రయాణమై వెళ్ళారు.

## స్పెషలుకోర్టు ఆర్డినెన్సు చట్టవిరుద్ధం

### ఫెడరల్ కోర్టులో రఘువీర సింగ్‌గారి వాదం

న్యూఢిల్లీ, నవంబరు 3:—

"సరియైన న్యాయవిచారణలేకుండా అపరాధిగా నిర్ణయింపబడరాదు. ఏపాపమున్న అది ప్రతిపాదుని హక్కు అయివున్నది రాజప్రతినిధి 19-వ ఆర్డినెన్సుద్వారా ఆ హక్కును రద్దుచేసినారు" అంటూ సర్దార్ రఘుబీర్ సింగుగారు నేడు ఫెడరల్ కోర్టులో తిరిగి తమవాదమును ప్రారంభించినారు.

"రాజప్రతినిధిగారు స్పెషల్ కోర్టులను రద్దుచేస్తూ ఆకోర్టులు విధించిన శిక్షలను ఖాయంచేసినారు. ఫెడరల్ కోర్టు తీర్పుననుసరించి విడుదలచేయబడవలసినవారందరూ బందీలై వున్నారు."

శిక్షలను ఖాయపరిచే అధికారం రాజప్రతినిధికిలేదు అనీ, అవి క్రమమైనవని నిర్ధారణ చేయడానికి వారి కధికారంలేదని రఘుబీర్ సింగుగారు వాదించినారు.

"ఇండియాచట్టములో మూడులిస్టులలో యూ నిర్వచించబడిన విషయములు మనమహా శాసనసభలకు ఇతరచట్టములచేయు అధికారాలలేవు. గవర్నరు జనరలుగారు చేసినపని సంబంధించి ఏమీలేదు. శాసనసభ కోర్టుధర్మసమాలను నిర్వహింపజాలదు" అన్నారు

శిక్షను ఖాయపరుస్తూ ప్రకటించినంత మాత్రాన ప్రయోజనంలేదనీ, ముందు నేరస్థులని నిర్ధారణచేసి కన్విక్టు అయితేగానిశిక్ష విధించడం జరుగదనీ వీరు వాదించారు. అంతేగాక స్పెషల్‌కోర్టులచే నేరస్థులుగా నిర్ణయింపబడినవారు సక్రమంగా కన్విక్టు కాలేదన్నారు.

ఈవాదం అంగీకరింపబడిన పక్షంలో స్పెషల్ కోర్టులచే విచారింపబడినవారందరూ, తిరిగి విచారింపబడాలి అని జస్టిస్ గారన్నారు.

దేశంలోని సామాన్యచట్టమునకే ఈ ఆర్డినెన్సు విరుద్ధంగా వుందని రఘుబీర్ సింగ్ గారు అన్నారు.

తరువాత పాట్నా అడ్వొకేట్ ఎ. సి. సిన్హాగారు స్పెషల్‌కోర్టులను ఏర్పరచడానికి, రాజప్రతినిధిగారు గావించిన 11 వ ఆర్డినెన్సు తిరిగి విచారించాల్సిందని కోరినారు. రాజప్రతినిధిగారు న్యాయమూర్తి అధికారులను సంక్రమింప చేసుకున్నారనీ వీరు ప్రకటించారు. వీరు తిరిగి రేపు తమ వాదములను సాగించుతారు.

## ఇండియాకు ఒక రాజ్యాంగ ప్రణాళిక

### అసెంబ్లీ తీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు 3:—

నవంబరు 19 వ తేదీని కేంద్రశాసన సభలో చర్చకు వచ్చే అనధికార తీర్మానాల బాలెటు యీ వారం జరిగెను. సైన్యంలో ముఖ్యమైన ఉద్యోగాలు షెడ్యూలు జాతివారికి యివ్వాలని షెడ్యూలు జాతి కొత్త సభ్యుడు ప్యారేలాలు కురీల్‌గారి తీర్మానము.

ఇండియాకు ఒక రాజ్యాంగ ప్రణాళికను తయారుచేయుట కొక కమిటీ నియమించాలని శ్రీ ఏ. యస్. చట్టోపాధ్యాయగారు పంపిన తీర్మానము బాలెటులో నెగ్గెను.

### అడ్జర్నమెంటు తీర్మానం

బెంగాలులో క్షామంవల్ల కలిగిన దుర్భర పరిస్థితి రాకుండా నివారించుటకు ఇండియా ప్రభుత్వం యుక్తకాలమందే తగు చర్య గైకొనకపోవుట గూర్చి చర్చించుటకు ముస్లిలీగు సభ్యుడు ఎసాక్ సేటుగారొక అడ్జర్నమెంటు తీర్మానముకు నోటీసు యొసగియున్నారు.

### ఢిల్లీరాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి కేసు విచారణ

న్యూఢిల్లీ, నవంబరు 3:—

దేశరక్షణ నిబంధన 26 (బి) సెక్షను 38, 39 క్రింద నేరాల విచారణకుగాను, ఢిల్లీరాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి శ్రీజుగల్ కిషోరు ఖన్నాగారి వాళ్ళ అడిమనలు జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో హాజరు చేయబడిరి. కోర్టువారి ఎదుట ఖన్నాగారొక ప్రకటనచేసిరి. ఖన్నాగారు తన న్యాయవాదితో మాట్లాడి కేసు వివరాలు తెలుపవిలసునట్లు చేయుటకు వారిని జెయిలునుండి కోర్టువారి వళమునకు మార్చాలని దాఖలు చేయబడిన దరఖాస్తును కోర్టువారు నిరాకరించి కేసు విచారణ నవంబరు 10 వ తేదీకి వాయిదా వేసిరి.

### డిప్టీ మేయరు

మదరాసు, నవంబరు 3:—

మదరాసు కార్పొరేషను మేయరు డిప్యూటీ మేయరు యెన్నికలు నవంబరు 9 తే జరుగనున్నవి. పి. ఎస్. భామ్యంపిట్టిగారు (కాంగ్రెసు) డిప్టీ మేయరు పదవికి పోటీచేయనున్నారు.

## ముస్లిములీగు పద్ధతి మారాలి

### డా॥ సయ్యదు లతీఫ్‌గారి ప్రకటన

మదరాసు, నవంబరు 4:—

డా॥ సయ్యదు అబ్దుల్ లతీఫ్‌గారు హైదరాబాదునుండి నేడు నిన్నను మదరాసు సెనేటుసభికై వచ్చిరి. వారిట్లు తెల్పుచున్నారు:—

ప్రొఫెసరు రెజినాల్డు కప్లండుగారు ఇండియా రాజ్యాంగవిధానం గూర్చి గావించిన రిపోర్టు, దానిపై అమెరికాగారు 26-10-43 తేదీన ఈస్టుఇండియా అసోసియేషనులో చూట్లాడిన ధోరణి చూస్తే ముస్లిములీగువారి మెదడికి ఎంతో పని కలుగును. ఇండియాను విభజించుటకు బ్రిటిషువారికి ఎంతమాత్రం యిష్టమున్నట్లు కనబడదు. భారతీయరాజకీయ పక్షములతమలో తాము భావిరాజ్యాంగ విధానంగూర్చి ఒడంబడిక కుదుర్చుకోకపోతే, ఫెడరేషను యేర్పరుచక తప్పదనియు, ఆ ఫెడరేషను కేంద్రమున సర్వాధికారప్రభుత్వము అధిక సంఖ్యాబలంగల పార్టీ పరిపాలనగలదిగా వుండకపోయినను, ఏదో విధమగు సమాఖ్యగానుండి ఇండియా అంతను ఒకటిగా నుంచునని వారు దెలిపిరి.

కనుక ముస్లిములీగు యిపుడు చేయవలసింది, ఆందరితో విడబడు పాకిస్తాను కోరక కాక, ఇతర రాష్ట్రాలతో కలిసియుండ వట్టి స్వాతంత్ర్యమయి యుండాలి. అందువలన పాకిస్తానుకి శ్రేయస్కరమే గాక, హిందూ ఇండియా లో నుండి పోవు అల్పసంఖ్యాక ముస్లిములకుగూడ లాభదాయకంగా నుండును. కావున వారంరోజులలో సమావేశం కానున్న ముస్లిములీగు కౌన్సిలు యీ విషయం ఆలోచించి, కార్యవిధానం మార్చుకోవాలి. లేకుంటే యిపుడున్న స్థితి యుండవలసివచ్చును. అది ఎవ్వరికీ లాభకారకంగాదు అని డా॥ సయ్యదు లతీఫుగారు తెలుపుచున్నారు.

## ముస్లింలీగు ప్రధానులసభ

### జిన్నాగారు సమావేశ పరుస్తారు

న్యూఢిల్లీ, నవంబరు 3:—

అయిదుమంది ముస్లింలీగు ప్రధానులన ఢిల్లీలో నవంబరు 15 వ తేదీన తనతో సమావేశమునకు జిన్నాగారు ఆహ్వానిస్తూ లేఖలు వ్రాసియున్నారని తెలుస్తున్నది. లీగుప్రతినిధులు అధికారములో గలరాష్ట్రాలలో ఒక సమానమగు ఆర్థికరాజకీయవిధానమును అమలుపరుచుటగూర్చి ఆలోచించుటకే సభ జరుగుచున్నదని కొందరు తెలిసినవారు నమ్ముచున్నారు. పాకిస్థాన్ స్కీము ఆప్రతిష్ఠ కలిగేలాగున గావింపబడిన ప్రచారమును ప్రతిఘటించే విషయమున కూడా యీసభలోను లీగు పరిక్షింగుకమిటి సభలోను ఆలోచన జరుగును. ముస్లిముల రాంఛితములు విషయమున బ్రిటను అమెరికా దేశాలలో ప్రచారముచేయుటకు ఒక రాయబారము పంపుటగూర్చి కూడా ఆలోచన జరుగును.

### ముస్లింలీగు మహాసభ అధ్యక్షత

రాబోవు అఖిలభారత ముస్లింలీగు మహాసభ అధ్యక్షుడవటికి యం. ఏ. జిన్నాగారిని బెంగాలురాష్ట్ర ముస్లింలీగు పరిక్షింగుకమిటీ నిన్న నామినేటు చేసెను.

## బెంగాల్‌లో రేషనింగ్

కలకత్తా, నవంబరు 3:—

బెంగాల్ ప్రభుత్వం రాష్ట్రమంతటా రేషనింగ్‌ను అమలుజరుపు నుద్దేశంతో నేడు రేషనింగ్ ఉత్తరువులను జారీచేసింది. ఏయే ప్రాంతాల్లో ఎప్పుడెప్పుడే రేషనింగ్ అమలులోకి వచ్చేదిన్నీ, తరువాత ప్రభుత్వం ప్రకటిస్తుంది.

### రాజకీయలు

మదరాసు, నవంబరు 4:—

సర్ హ్యూహెడ్, డబ్ల్యు. ఆర్. యస్. సత్యనాధన్‌గార్లు నిన్నరాత్రి ఈరోడుకు ఇ. సి. ఉడ్‌గారు వాల్తేరుకు శ్రీ వి. రామకృష్ణగారు గుంటూరుకు వెళ్ళిరి.

శ్రీ చి. వి. శ్రీహరిరావువాయిదుగారు తిరుపతినుండి నిన్న సాయంత్రం చెన్నపురికి వచ్చిరి.

సివిలు సప్లయిల డిప్యూటీ కమిషనరు రా॥ సా॥ ఆర్. సి. రత్నంగారు నిన్నరాత్రి కొయంబత్తూరుకు వెళ్ళిరి.

### కమిషనరు బి. వి. కృష్ణరావుగారు

హిందూ ధర్మదాయములబోర్డు కమిషనరు బి. వి. కృష్ణరావు ఎం. ఎ. బి. ఎల్. గారు నవంబరు 10 తేదీ మదరాసు విడిచి కృష్ణజిల్లాలో సంచారం చేయుదురు. 11, 12, 13 బెజవాడ, సత్యనారాయణపురం, గూడవల్లి, వేల్పూరు, 14. గొల్లపల్లి, మచిలీపట్నం, 15. అరిగిపల్లి, 16. గుడివాడ, శింగరాయపాలెం, వాడపల్లి, 17. సుద్దపల్లెరు, 18. మచిలీపట్నం, 19. గూడూరు, 20. పెనుగంచిప్రోలు, 21. జగ్గయ్యపేట, 22. పేదాద్రి ముక్త్యాల, 23. కప్పాపెంటపాడు, 24. కోయకొండ, 26. మదరాసు.


## ఆంధ్రమహాసభ చిత్రాలు

బళ్లారి ఆంధ్రమహాసభ సందర్భంలో మా ప్రతినిధి తీసిన ఛాయాచిత్రాల (అక్టోబరు 23, 24, 25, 26, 31 తేదీల పత్రికలలో ప్రకటితమైనవి) కాపీలు ఈ దినుస సైజులలో వెలకు లభించును. కావలసినవారు ఏ చిత్రాలు ఏ సైజులో కావలసినది తెల్పుచు ఖరీదు వెంటనే పంపగోరెదము.

వెలలు

| | | | |
|---|---|---|---|
| ½ ప్లేటు | కాపీ | 1-కి | రు. 2/- |
| కాబినెట్ | ,, | ,, | రు 4/- |
| ఫుల్ ప్లేట్ | ,, | ,, | రు. 6/- |

పోస్టు ఖర్చులు అ. 10/- లు. ప్రత్యేకము:

మేనేజరు, ఆంధ్రపత్రిక.



ARP

SHELTER

సైరెన్ ఊదినప్పుడు దాగుకొనుడు

బిల్డింగులో వుంటే అటనే వుండుడు.

బహిరంగస్థలంలోవుంటే దాపుననున్న బిల్డింగులో దాగుకొనుడు.

అట్లా చేయులేకపోతే దగ్గరవున్న స్ట్రీట్ ట్రెంచీకి చేరుకొనుడు.

లేదా స్ట్రీటు వెల్టరులో గాని, యేది దొరికితే దానిక్రిందగాని దాగుకొనుడు.

"నిరపాయశబ్దము" ఊదేవరకు కదలవద్దు.



SWASTIK OIL MILLS LTD BOMBAY 777 SWASTIK

NS 125

స్వస్తిక్ 777 వాషింగు సోప్పు

స్వస్తిక్ ఆయిల్ మిల్సు, బొంబాయి 15.



"నరసూ" టీ, కాఫీలు అత్యంత రమ్యమైనవనిన్నీ అతిథులకు ఆప్యాయనమయినవనీ లావణ్యవతులగు గృహలక్ష్ములు ఎరుగుదురు.

ఇండియా డిఫెన్సు వెయువాటిలో బాలామంచి

నరసూస్

MNK-21, T6.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, సేలం.

దక్షిణఇండియా



Tel: COOPFIRE Phone No. 4361. P.B. No. 1249

## కో-ఆపరేటివ్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు:

379, చైనాబజారురోడ్డు, ప్రావిన్షియల్ కో-ఆపరేటివు బ్యాంకు బిల్డింగు, మదరాసు.

ప్రెసిడెంటు:

దివాన్ బహదూర్ ఎం. బాలసుందరంనాయుడు, C. I. E.

వైస్ ప్రెసిడెంటు:

రావుబహదూర్ ఎన్. ఆర్. స్వామియప్ప మొదలియార్, M. L. C.

1. మీ గృహములకు, చరాస్థులకును, అగ్నిప్రమాదములవల్ల సంభవించు నష్టములకు మా సంఘములో అగ్ని భీమా చేసుకొనిన యెడల మేము మీకు సహాయము చేసెదము.
2. మా సంఘము హిందూదేశములో అగ్ని భీమా వ్యాపారము చేయుటకు ప్రభుత్వములో స్థాపింపబడిన అగ్ని భీమా సహకార సంస్థ.
3. ఆశాంతి ఆల్లరులు యెక్కువగాయున్న ఈ రోజులలో మీకు మీ ఆస్థులకు బందిపోటులవలన నష్టములు సంభవించగలవు. ఇట్టి పరిస్థితిలో మా సంఘములో మీరు భీమా చేయిస్తే బందిపోటులవలన మీకు కలిగే నష్టములుకూడ తీరుస్తాము.
4. సహకారసంఘాల రిజిస్ట్రారుయొక్క తనిఖీకిలోబడి మా సంఘము దినదినాభివృద్ధి గాంచుచున్నది.

అన్ని చోట్లను యేజంట్లు కావలెను.

వివరములకు ఈ దినుసవారికి వ్రాయుడు:

నండూరు రామకృష్ణారావు, కాకి రామారావు అండ్ కంపెనీ, ప్రిన్సిపలు యేజంట్లు, పవరుపేట, ఏలూరు.

బాలాంతరపు సూర్యనారాయణరావు, ప్రిన్సిపలు ఏజంటు, కాకినాడ.

జి. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపలు ఏజంటు, పాత్రుడోడ్డు, బెజవాడ.

ఎ. శ్రీరాములునాయుడు, ప్రిన్సిపలు యేజంటు, బందరు.

పి. పన్నుగం, B. A., సెక్రటరీ, మదరాసు.

కో-ఆపరేటివు ఉద్యమమున పనిచేయుచున్న ప్రముఖులిందు డైరెక్టర్లుగానున్నారు.



## వేబీలు వస్తుగుణప్రకాశిక 1168 వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెనుగుపదచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్ప ఔషధయోగములు సవివరవైద్యకపరిజ్ఞానము ననుసరించి గుణములు ఆకర్షింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసికి

## గుట్టుం మార్కు అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అహ్మదాంజనం డిపో, బెంగుళూరు సిటి.


Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.